# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 6 జనవరి 2024 16 పేజీలు


## డ్రాప్ అవుట్ విద్యార్థులు లేకుండా చూడాలి



2లో...



## పరీక్షలకు సిద్ధమవుతున్న..

# విద్యార్థులు

2లో..

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వం పదవ తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించడంతో విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. మార్చి 18 నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈసారి ఏడు పేపర్లను నిర్వహించేందుకు ఎస్ఎస్‌సి బోర్డు టైం టేబుల్‌ను నిర్ణయించిన సంగతి తెలిసిందే. పరీక్షల సమయం సమీపిస్తుండడంతో విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు.

- కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు
- అల్పాహారం అందించేందుకు ఆదేశాలు
- అభ్యాస దీపికల పంపిణీకి చర్యలు

## లక్ష్య సాధనకు సమష్టిగా ముందుకెళ్దాం

**ఈ ఆర్థిక సంవత్సరం 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించాలి**




2లో...

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ ఈ ఏడాది నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనలో ప్రతీ రోజూ విలువైనదేనని, ప్రతీ ఒక్కరూ అంకిత భావంతో పని చేయాలని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం స్పష్టం చేశారు. దేశ ఇంధన అవసరాలు, రానున్న వేసవి కాలంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 21 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేందుకు వీలుగా రోజుకు 2.24లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని, రోజుకు 15లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించాలని ఆదేశించారు.

### జనవరి 17లోగా ప్రజాపాలన దరఖాస్తుల

## ఆన్‌లైన్ ఎంట్రీ పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



16లో..

### ప్రజా పాలన దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లు లేకుండా

## ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- ప్రజా పాలన దరఖాస్తులను ఆన్‌లైన్ ఎంట్రీకై డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఏర్పాటు చేసిన శిక్షణలో కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజా పాలన దరఖాస్తులను కట్టుదిట్టంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే అంశంపై డే ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



2లో...

# ప్రజా పాలన దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలి

మొదటి పేజీ తురువాయి..

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ రూపొందించిందని, మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్‌లైన్ ప్రజా పాలన వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన వెబ్‌సైట్ డేటా ఎంట్రీ ఆపరేటర్‌లకు లాగిన్ అందిస్తామని, మండలాలలో అవసరమైన మేర కంప్యూటర్లు, వేగవంతమైన అంతర్జాలం మొదలగు ఏర్పాట్లు చేశామని, వెంటనే దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ప్రారంభించి, ప్రభుత్వం నిర్దేశించిన జనవరి 17 గడువులోగా జిల్లాలో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులను పూర్తి స్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేయలని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో దరఖాస్తు దారుల వివరాలు అసంపూర్ణంగా ఉంటే వెంటనే సంబంధిత ఎంపిడిఓ లేదా తహశీల్దార్‌కు సమాచారం అందించాలని, దరఖాస్తు దారుల నుంచి



అసంపూర్ణంగా ఉన్న సమాచారం సేకరించి, వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, డిపిఓ చంద్రమౌళి, ఈడిఎం కవిత, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు

మొదటి పేజీ తురువాయి..

ప్రభుత్వం పదవ తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించడంతో విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. మార్చి 18 నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈసారి ఏడు పేపర్లను నిర్వహించేందుకు ఎస్ఎస్‌సి బోర్డు టైం టేబుల్‌ను నిర్ణయించిన సంగతి తెలిసిందే. పరీక్షల సమయం సమీపిస్తుండడంతో విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే సిలబస్‌ను పూర్తి గావించి రివిజన్ చేస్తున్నారు. స్లిప్ టెస్టలను నిర్వహిస్తూ విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా కొనసాగడంతో సిలబస్‌ను కూడా అనుకున్న సమయానికి పూర్తిగావించారు. మెరుగైన ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఫిబ్రవరిలో మొదటి, రెండవ ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. సిలబస్ పూర్తికావడంతో నిత్యం పరీక్షలను నిర్వహిస్తూ మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. నవంబర్ మొదటి వారంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. ముందుగా రోజు పాఠశాల సమయం ప్రారంభానికి ముందు గంట సేపు ప్రత్యేక తరగతులను నిర్వహించారు. సబ్జెక్టుల వారీగా తరగతులను నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్ మొదటి వారంలో రెండు పూటలా ప్రత్యేక తరగతులు కొనసాగిసు_న్నారు. సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన తరువాత మరో గంట సేపు తరగతులు కొనసాగుతున్నాయి. సూర్యాపేట జిల్లాలో 175 ఉన్నత పాఠశాలలు, 18 కెజిబివిలు, 9 మోడల్ స్కూల్స్ ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించి జిల్లాను అగ్రభాగంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు, అధికారులు కృషి చేస్తున్నారు. ఈ నేపధ్యంలో ప్రత్యేక తరగతుల్లో భాగంగా అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతుల్లో భాగంగా విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో 4157 మ ంది విద్యార్థులు కెజిబివిల్లో 606, మోడల్ స్కూళ్లలో 815 మంది పదవ తరగతి విద్యార్థులు ఉన్నారు. కెజిబివి, మోడల్ స్కూళ్లలో నిత్యం అల్పాహారం అందిస్తున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మాత్రం కేవలం ప్రత్యేక తరగతుల నిర్వహణ సమయంలో మాత్రమే అల్పాహారం అందిస్తారు. ఇదిలా ఉండగా ఉత్తమ ఫలితాల సాధనలో భాగంగా అభ్యాస దీపికలను కూడా అధికారులు అందుబాటులో ఉంచారు. గత కొంత కాలంగా 100 శాతం ఫలితాలు సాధించే లక్ష్యంగా అభ్యాస దీపికలను అందజేస్తున్న సంగతి తెలిసిందే. ఎస్‌సిఈఆర్‌టి ఆధ్వర్యంలో సబ్జెక్టు నిపుణులతో అభ్యాసదీపికలను తయారు చేయించారు. సాంఘిక శాస్త్రం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, గణిత శాస్త్రాలకు సంబంధించిన అభ్యాస దీపికలను విద్యార్థులకు అందజేసేందుకు అధికారులు సిద్ధం చేశారు. పలు పాఠశాలల్లో పంపిణీ కూడా చేస్తున్నారు. ఈ అభ్యాస దీపికలను ఆంగ్లం, ఉర్దూ, తెలుగు మాధ్యమాల్లో ముద్రించి పంపిణీ చేస్తున్నారు. వివిధ రూపాల్లో ప్రశ్నలు, జవాబులను రూపొందించి అభ్యాస దీపికలను తయారు చేశారు. విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించేందుకు పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు ఈ అభ్యాస దీపికలు ఎంతగానో దోహదపడనున్నాయి. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల విషయంలో ప్రత్యేక చొరవ చూపుతూ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను అందజేస్తూ ప్రోత్సహిస్తుంది. దీంతో వెనుకబడిన విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. కాగా 2022-23 విద్యా సంవత్సరంలో ప్రభుత్వం 11 పేపర్లను ఆరు పేపర్లకు కుదించిన సంగతి తెలిసిందే. ఒకటే రోజు భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పరీక్షలను వెంట వెంటనే నిర్వహించారు. దీంతో విద్యార్థులు నష్టపోయారు. ఎక్కువ శాతం మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. ఈ క్రమంలో దూర దృష్టితో అధికారులు ఆలోచించి సామాన్యశాస్త్రం పేపర్‌ను రెండు రోజులు వేర్వేరుగా నిర్వహించాలని నిర్ణయించడంతో ఈ విద్యా సంవత్సరం ఏడు పేపర్లతో పరీక్షలు నిర్వహించేందుకు బోర్డు అధికారులు సమాయాత్తమవుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఒక వైపు ఉపాధ్యాయులు, మరో వైపు విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతూ ఆశించిన ఫలితాలు సాధించే దిశగా ముందుకు సాగుతున్నారు.

# డ్రాప్ అవుట్ విద్యార్థులు లేకుండా చూడాలి



మొదటి పేజీ తురువాయి..

**- ప్రగతి తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపెట్టాలి**
**- ప్రతి నెల మూడవ శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలి**
**- పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి**
**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** పాఠశాలల్లో డ్రాప్ అవుట్ విద్యార్థులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యాశాఖ అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో డీఈఓ, ఎంఈఓ విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్ విద్యార్థులు లేకుండా కృషి చేయాలని అన్నారు. ప్రతి నెల మూడవ శనివారం జరిగే ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశంలో ప్రగతి తక్కువ ఉన్న పిల్లలపై వ్యక్తిగతంగా శ్రద్ధ చూపెట్టాలని, ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు అందరినీ సమావేశానికి ఆహ్వానించాలని సమావేశంలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శన చేయాలని అన్నారు. బుధవారం బోధన అనే కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో నిర్వహించాలని, పిల్లల నమోదు దక్కువగా ఉన్న పాఠశాలల నమోదు పెంచాలని, రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సిహెచ్.జనార్ధన్‌రావు, మండల విద్యాధికారులు, క్వాలిటీ కోఆర్డినేటర్, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, జిల్లా సైన్స్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య సాధనకు సమష్టిగా ముందుకెళ్దాం

మొదటి పేజీ తురువాయి..

సింగరేణి కాలరీస్ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారి అన్ని ఏరియాల జిఎంలతోపాటు వివిధ విభాగాల జిఎంలు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి, ఉత్పత్తిపై సమీక్షత చేయడంతోపాటు సంస్థ పురోభివృద్ధిపై దిశా నిర్దేశం చేశారు. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో పోల్చితే ఈ ఏడాది మొదటి తొమ్మిది నెలల కాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి తొలగింపు ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొన్నారు. గత ఏడాదితో పోల్చితే బొగ్గు ఉత్పత్తి 5.15శాతం వృద్ధితో49.66 మిలియన్ టన్నులు, రవాణాలో 8శాతం వృద్ధితో 306.6 మిలియన్ క్యూబిక్ మీటర్ల మేరకు లక్ష్యాలను సాధించినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న మూడు నెలల్లోనూ సమష్టిగా లక్ష్య సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎన్‌వికె.శ్రీనివాస్,



జి.వెంకటేశ్వర్ రెడ్డి, ఇడి కోల్‌మూవ్‌మెంట్ జె.అల్విన్, వివిధ విభాగాల జిఎంలు ఎం.సురేష్, జక్కం రమేష్, మల్లెల సుబ్బారావు, జి.దేవేందర్, సూర్యనారాయణ ఉండగా, ఆర్జీ 1 నుంచి జిఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ రీజియన్ రక్షణ జిఎం ఎస్.సాంబయ్య, అన్ని ఏజంట్లు చిలుక శ్రీనివాస్, సైదులు, చంద్రశేఖర్ తదితరులున్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సభ

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, సోనియా గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ నెల 7న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో ఉదయం పదిన్నరకు కృతజ్ఞత సభ ఏర్పాటు చేసినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి పిడుగు కృష్ణ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో లాఠీ దెబ్బలు తిన్నామని, జైల్లో మగ్గామని, చిప్పకూడు తిన్నామని, చివరకు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరువాత గద్దెనెక్కిన ప్రభుత్వం ఉద్యమకారులను మరిచిందని న్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రాష్ట్ర ఉద్యమకారుల పోరాటాన్ని గుర్తించి ఉద్యమకారులకు జిల్లా కేంద్రంలో 250 గజాల స్థలం ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారని తెలిపారు. అలాగే ఉద్యమంలో కేసులు ఉన్న వారికే కాకుండా ఉద్యమంలో పాల్గొన్న వారితోపాటు తన కలం ద్వారా, మీడియా ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల్లోకి, ఢీల్లీ పెద్దల వరకు తీసుకెళ్లిన జర్నలిస్టులకు కూడా స్థలాన్ని కేటాయించాలని కోరారు. కృతజ్ఞత సభకు ఉద్యమకారులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను కలిసి సభకు హాజరు కావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడ నారాయణ, నాయకులు దేవీ లక్ష్మినర్సయ్య, బెంద్రం రాజిరెడ్డి, అనుముల కళావతి, పర్స స్వాతి, ఠాకూర్ లలితా దేవి, సందీప్, ఒల్లాల మల్లేష్, కుసుమ వెంకటేష్, రౌతు సందీప్, మామిడాల శంకర్, రమేష్ తదితరులున్నారు.



# గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ శిబిరం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఓసిపి 5లో గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ శిబిరంను ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్రవారం ప్రారంభించారు. సింగరేణి ఆసుపత్రి ఎసిఎంఓ కిరణ్ రాజ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఓసిపి 5 చంద్రశేఖర్, గని స్టేట్యూటరీ మెనేజర్ రామస్వామి, కాలరీ మెనేజర్ అనిల్ గబాలే, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఎఐటియుసి చందా తిరుపతి, ఏరియా హెల్త్ ఆఫీసర్ సుమన్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ ప్రవాంత్, నర్సింగ్ స్టాఫ్, వార్డు అసిస్టెంట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇసిజి, రక్త పరీక్షలు, బ్లడ్ షుగర్, బిసి తదితర పరీక్షలు నిర్వహించి, తగిన సలహాలు, సూచనలు చేశారు. ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.



# రైతుబంధు, సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలి

**- కాంగ్రెస్ ఇచ్చిన హామీలను 100రోజుల్లో నెరవేర్చాలి**
**- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**



**మానకొండూర్, ప్రభాతవార్త :** రైతుబంధు, సాగునీరు అందించి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలతో పాటు, మేనిఫెస్టోలో పొందుపరిచిన 420పథకాల హామీలను వందరోజుల్లో అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ డిమాండ్ చేశారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు నివాసంలో రసమయి బాలకిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30రోజులు గడుస్తున్న రైతులకు పెట్టుబడి సాయం అందించకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కరోనా సమయంలో రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకున్నారని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ఆరోపణలు మానుకోవాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన బీసీబంధు, దళితబంధు, గృహలక్ష్మి పథకాలను కొనసాగించి అర్హులకు పథకాలు అందించాలన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గంలో మిగిలిపోయిన పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తిచేసి ప్రజల అభివృద్ధికి పాటుపడాలన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలలో అర్హులైన 1500మంది నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చామని, అందులో 80శాతం మంది ఇండ్లు కట్టుకుంటున్నారని, అలాంటి వారికి గృహలక్ష్మి పథకం అందించాలన్నారు. దళితబంధు విషయంలో ప్రభుత్వ అధికారులతో సమీక్షచేసి అర్హులను గుర్తించామని, దీనిపై సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని రోడ్ల నిర్మాణం పనులను కూడా రినివల్ కొనసాగించాలని, కాలువల పనులు పూర్తిచేయాలని కోరారు. పథకాల పేర్లు మార్చిని పరవాలేదు ప్రభుత్వ అధికారులతో సమీక్ష చేసి నిరుపేదలకు న్యాయం చేయాలని కోరారు. కవ్వంపల్లి ఎమ్మెల్యేగా గెలిచిన నెలరోజుల్లోనే తన నిజస్వరూపం ఏంటో ప్రజలు గమనిస్తున్నారని, తను చేసిన తప్పులు పక్కనపెట్టి మాపై ఎందుకు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైన భాష, యాస మార్చుకొని ప్రజల అభివృద్ధి దృష్టిపెట్టాలని హితవు పలికారు. 100రోజుల తర్వాతనే ఆరు గ్యారంటీపై ప్రశ్నిస్తామన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు రోడ్డ పృథ్వీరాజ్, రామంచ గోపాల్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, పిట్టల మధు, నాయకులు శాతరాజు యాదగిరి, గోపు ఈశ్వర్‌రెడ్డి, దండబోయిన శేఖర్, పిండి సందీప్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాలకు పాల్పడితే ఊరుకునేది లేదు

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** పేద ప్రజలకు పంపిణీ చేసిన ప్రభుత్వ భూమిని వారి నుండి ఎవరైనా కబ్జా చేస్తే ఊరుకునేది లేదని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.ధర్మపురి మండలంలోని కొసునూరుపల్లి,గాదెపల్లి గ్రామాల శివారులో గల పేద ప్రజలకు కేటాయించిన ప్రభుత్వ భూమిని శుక్రవారం ఆయన పరిశీలించారు.సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ 2011లో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రభుత్వ భూమిని పంపిణీ చేసి పట్టాలు ఇవ్వడం జరిగిందని,కాగా బారాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారికి సరైన హద్దులు చూపించకుండా ఇబ్బందులకు గురి చేసిందని పేర్కొన్నారు.పట్టాలు పొందిన పేదవారు తమ భూమిని సాగు చేసుకునే క్రమంలో కొందరు ప్రైవేటు వ్యక్తులు అడ్డుకోవడం జరిగిందని,ఇట్టి విషయంలో గతంలోనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పేర్కొన్నారు.ఇట్టి ప్రభుత్వ భూమికి సంబంధించి పేదవారు కాకుండా ప్రైవేట్ వ్యక్తుల పేరుతో పట్టాలున్నట్లయితే వాటిని రద్దుచేసి పేదవారికి తిరిగి పంపిణీ చేయించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.అంతకుముందు మండలంలోని జైన,దొంతాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి, వరంగల్ పార్లమెంట్ స్థానాలను మాదిగలకే కేటాయించాలి

**- రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలను ఒకతాటిపైకి తీసుకు వస్తాం**
**- పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని కేవలం ఒకే కుటుంబం అనుభవిస్తుంది**
**- మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి**




**పెద్దపల్లి, ప్రభాతవార్త** జనభా దామాషా ప్రకారం రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి, వరంగల్ పార్లమెంట్ స్థానాలను మాదిగలకే కేటాయించాలని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. పెద్దపల్లి కమాన్ చౌరస్తా నుంచి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్నీ ఆధ్వర్యంలో డప్పుచప్పుళ్ల మధ్య ర్యాలీ నిర్వహించి, డాక్టర్ బిఆర్అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై నుంచి కార్యక్రమ ముఖ్య అతిథులుగా మాదిగ జెఏసి రాష్ట్ర చైర్మన్ పిడమర్తి రవి, మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర చైర్మన్ వక్కళ గడ్డ సోమచంద్రశేఖర్, మాదిగశక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్ని మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ అనేక సార్లు మాదిగలకు కేటాయించలేదని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం పేరుతో మాదిగ జాతిని కెసిఆర్ బొంద పెట్టాడని, తెలంగాణ ఉద్యమంలో అధిక శాతం మాదిగలు ప్రాణాలను, కేసులను లెక్క చేయకుండా ఉద్యమంలో అగ్ర భాగాన నిలస్తే రెండు దఫాలుగా అధికారాన్ని చేజిక్కించుకొని యావత్ మాదిగ జాతిని పాతాళానికి తొక్కిన సంగతిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణలోని మాదిగలు కెసిఆర్‌ను బొంద పెట్టి కాంగ్రెస్‌ను గెలిపించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ చేస్తానని కాంగ్రెస్ మాట ఇచ్చినందునే గజ్జెల కాంతం నేను అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నుంచి స్థానికుడైన తెలంగాణ ఉద్యమకారులు గజ్జెల కాంతంకు కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను కేటాయించాలని, అలాగే వరంగల్ స్థానాన్ని మాదిగలకు మాత్రమే కేటాయించాలని ఆయన అధిష్టానాన్ని కోరారు. మాదిగ రాజకీయ వేదిక చైర్మన్ వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లు పెద్దపల్లి పార్లమెంట్ విషయంలో మాదిగ జాతికి అన్యాయం జరిగిందని, కేవలం ఒకే కుటుంబానికి పార్టీ టిక్కెట్లను ఇచ్చిందని, ఇప్పటికైనా మాదిగ జాతి ముద్దు బిడ్డ గజ్జెల కాంతం లాంటి వారికి టిక్కెట్టును కేటాయించాలని అన్నారు. మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్నీ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పెద్దపల్లి విషయంలో మాదిగలకు న్యాయంగా దక్కాల్సిన ఎంపీ స్థానాన్ని మాదిగలకు దక్కకుండా కేవలం ఒకే కుటుంబానికి చెందిన వారు అనుభవిస్తూ కోట్లాది రూపాయలు సంపాదిస్తూ ఎద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసి దళితులకు ఉపాధి అవకావాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాల్లో ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసి దళితులను మరిచి పోయి, ఇప్పుడు మళ్లీ పెద్దపల్లి పార్లమెంట్‌పై కన్నేసిన విషయాన్ని యావత్ మాదిగ జాతి మరిచిపోద అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు 80లక్షల మంది ఉన్నారని, మాలలు కేవలం 15లక్షలే ఉన్నారని, మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో యాదవ్ మాదిగలు కెసిఆర్‌కు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పట్టం కట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి, దళిత నాయకులు కుక్క కనకరాజ్, బొంకూరి నరేందర్, కుక్క నారాయణ, బొంకూరి నర్సయ్య, కుమ్మరి సందీప్, సముద్రాల అజయ్, దూడ భూమయ్య, కుక్క కమల, కుక్క అశోక్, పల్లె మధు, బొంకూరి సన్ని, మాచర్ల బబ్లూ, సలిగంటి చిన్న, మంథని సత్యం, మంథని లక్ష్మణ్, బొంకూరి నరేష్, రాజు తదితరులున్నారు.

# టిఎస్‌యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను అదనపు కలెక్టర్ అరుణశ్రీ, విద్యాధికారి చేతుల మీదుగా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కాంపల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గద్దె శ్రీనివాస్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అల్వాల నాగేశ్వర రావు, కొత్త శ్రీనివాస్ తదితరులున్నారు.

# ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమం అందిస్తాం

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమం అందాలనేదే కాంగ్రెస్ సంకల్పమని, ప్రజా పాలన ద్వారా వచ్చిన దరఖాస్తులోని లబ్ధిదారులందరికీ సంక్షేమం అందిస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 38వ డివిజన్ సంజయ్ గాంధీనగర్‌లో ప్రజా పాలన వార్డు సభలను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై అభయ హస్తం ఆరు గ్యారెంటీల కోసం ప్రజల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పరిపాలన ప్రారంభ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సభలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే కార్యక్రమంలో భాగంగా నేడు ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అభయహస్తం పథకం కింద గ్యారెంటీలను అమలు చేసేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రతి హామీని నెరవేర్చే సందర్భంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, దీనికి తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఎవరైనా దళారులు లబ్ధిదారులతో పథకాలను అందే విధంగా ప్రలోభాలకు గురి చేసినట్లయితే వెంటనే తనకు గానీ, పోలీసులకు గానీ సమాచారం ఇచ్చినట్లయితే వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని, నిరుపేద ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు గురి కావద్దని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మహా కలష శోభాయాత్ర



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సొమారపు లావణ్య అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక లూర్దు నగర్ సెంటర్ నుంచి శ్రీరాముని రథంను మంగళహారతులతో ఎదుర్కొని గౌతమీ నగర్ హనుమాన్ దేవాయలం వరకు కోలాటంతో మహా కలష శోభ యాత్ర నిర్వహించారు. దానిలో భాగంగా తదుపరి హనుమాన్ దేవాలయం వేద పండితులు మురళీధర్ శర్మ కలశ పూజ నిర్వహించి, ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి నాయకులు ఈసంపల్లి వెంకన్న, వేపూరి రాములు గౌడ్, గోటికారి శ్రీనివాస్, సత్యనారాయన, కెవి రావు, అజయ్, శివ రాం, సతీష్, రాంమోహన్, అన్వేష్, రాజేందర్, రాజ్‌కుమార్, శ్రవణ్, శివ, సుధీర్, సతీష్, సంపత్, హిందూ బంధువులు, స్థానికులు, మహిళలు పాల్గొన్నారు.

# లారీ యాజమానుల సంక్షేమం సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని గంగానగర్‌లోని రామగుండం లైన్ లారీ యాజమానుల సంక్షేమ సంఘ కార్యాలయంలో లారీ యాజమానుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై అధ్యక్షులు కుందూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు కడారి సంతోష్ రావు, ప్రధాన కార్యదర్శి గంటల దామోదర్ రెడ్డి, సహాయకార్యదర్శి గురుశం బాబు రావు, కోశాధికారి పాకల నరసింహా రెడ్డిలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను నూతన కార్యవర్గం సన్మానించింది.



# నెంబర్ వన్ 420 మాజీ సీయం కేసీఆర్ : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

## వెటర్నరీ కళాశాలకు జువ్వాడి నర్సింగరావు పేరు పెడుతాం

## షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తాం



కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 10ఏండ్లు అధికారంలో ఉండి దళిత ముఖ్యమంత్రి, దళితులకు 3ఎకరాల భూమి ఇస్తామని హామి ఇచ్చారని, ఇచ్చిన హామీలను మరిచిన నెంబర్ వన్ 420 మాజీ సీయం కేసీఆర్ అని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా పట్టణంలోని జువ్వాడి భవన్‌లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో జీవన్‌రెడ్డి సమక్షంలో బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా ఉన్న జువ్వాడి రత్నాకర్‌రావు కోరుట్లలో ఏర్పాటు చేసిన పశువైద్య కళాశాలతో జగిత్యాల జిల్లా ప్రాంతానికే పేరు తెచ్చిపెట్టిందన్నారు. ఇట్టి పశువైద్య కళాశాలకు జువ్వాడి రత్నాకర్‌రావు పేరు పెట్టాలని ముఖ్యమంత్రికి సూచించామన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఉన్న ఎన్నో ఏళ్ల రైతుల కల షుగర్‌ఫ్యాక్టరీని తెరిపిస్తామని రాహుల్‌గాంధీ మాట ఇచ్చారని ఇచ్చిన మాటకు అనుగుణంగా షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామన్నారు. కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల్లో పోటీ చేసిన బీజేపీ అభ్యర్థులు మత విద్వేశాలు రెచ్చగొట్టడంతో తాము ఓటమని పాలయ్యామని, కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వంతో కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్నారు. గత 10ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి ఏమి లేదని, ఇప్పటి వరకు ఏ ఒక్కరికి రేషన్‌కార్డులు అందించలేదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6గ్యారెంటీల్లో అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలు నెరవేర్చామన్నారు. మిగితా గ్యారెంటీల అమలు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 90శాతం దరఖాస్తులు అందాయని, మిగిలిన 10శాతం దరఖాస్తులు తీసుకుంటామన్నామని, ప్రజాపాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించేలా పనిచేయాలని సూచించారు.

**రేవంత్‌రెడ్డి అడుగజాడల్లో నడుస్తాం : జువ్వాడి నర్సింగరావు**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అడుగు జాడల్లో నడుస్తామని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము 10సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నా కోరుట్ల నియోజకవర్గ ప్రజల సమస్యలకై నిరంతరం పోరాటం చేశామన్నారు. షుగర్ ఫ్యాక్టరీ తెరుపించడంపై శాసన మండలిలో జీవన్‌రెడ్డి మాట్లాడారని, ఇచ్చిన మాట ప్రకారం షుగర్ ఫ్యాక్టరీని తెరుపిస్తామన్నారు.

**బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్**

కాంగ్రెస్ పార్టీలో చేరిన వైస్ చైర్మెన్ పవన్, బీఆర్ఎస్ కౌన్సిలర్స్ కోరుట్ల పట్టణానికి చెందిన మున్సిపల్ చైర్మెన్, బీఆర్ఎస్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణానికి చెందిన వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్లు ఆడెపు కమలమధు, సంగ మాలతిలింగం, రహీం, లోకిని వెంకటేష్, ఎంబేరి నాగభూషణంలతో పాటూ పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, నాయకులు నర్సయ్య, నయీం, మహిపాల్‌రెడ్డి, వినయ్, భూయయ్య, సత్యనారాయణ, వెంకటస్వామితో పాటూ పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ఎఫ్‌టీడీ టోర్నమెంట్ విజేత ఎం-స్టార్ యూత్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో గత కొన్ని రోజులుగా ఫైట్ టూ డిపాక్ట్ ఆధ్వర్యంలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల్లో ఫైనల్ మ్యాచ్‌లో ఎం-స్టార్, రాయల్ టీంలు తలపడగా ఎం-స్టార్ జట్టు విజేతగా నిలువగా రూ.22,222 నగదు, కప్, రన్నర్‌కు రూ. 11,111వేల నగదుతో పాటూ కప్‌లు అందిఆంచారు. ఈ కార్యక్రమంలో కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ ఎంఏ.బారి, పొలాల రవీందర్, మహేష్, శరత్‌రావు, రాజు, బాలరాజు, షబ్బీర్, ఆర్గనైజర్ సూర్య, రవికిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల డెవలప్‌మెంట్ ఫోరం కరపత్రాల ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణం దినదినాభివృద్ధి చెందుతూ విస్తరిస్తూ పరిసర గ్రామాల ప్రజలకు చేయూతనందించడమే కాకుండా రెవెన్యూ డివిజన్‌గా, నియోజకవర్గ కేంద్రంగా, రెండవ గ్రేడ్ పురపాలక సంఘంగా ఎదిగిన ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, వాటి పరిష్కారానికి పార్టీలకతీతంగా నాయకులు, సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, మేధావులు కోరుట్ల డెవలప్‌మెంట్ ఫోరంలో చేరాలని ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు చెన్న విశ్వనాథం, పేట భాస్కర్‌లు అన్నారు. పట్టణంలోని సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో ఫోరం సభ్యులతో కలిసి ఫోరంలో చేరుండి పట్టణాభివృద్ధికి తోడ్పాలనే కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోరుట్ల డివిజన్‌గా, నియోజకవర్గ కేంద్రాలుగా విరాసిల్లుతున్న ఆ స్థాయికి తగ్గ ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, మరో పది డిమాండ్ల సాధనకై ఈ ఫోరం ఏర్పాటైందన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం నాయకులు రుద్ర శ్రీనివాస్, రాసకొండ పెద్దదేవయ్య, పాతర్ల విజయ్, దాసరి రమేష్, రంజిత్‌కుమార్, రాంబాబు, లక్ష్మీకాంతం, సంజయ్, నగేష్, అంజయ్య, తుక్కారాం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆకలి తీర్చడమే కోరుట్ల సేవాదల్ లక్ష్యం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ట పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆహారం మిగిలిపోయింది. ఈ విషయాన్ని చలిగంటి వినోద్‌స్వామి కోరుట్ల సేవాదల్ సభ్యులకు సమాచారం అందించారు. స్పందించిన సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు అట్టి ఆహారాన్ని స్వాధీనం చేసుకొని నిరుపేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాప రామ్‌నివాస్, నీలి షన్ముఖ్, కొడూరి ప్రేమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో వన భోజనాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలో కోరుట్ల డిపో గ్యారేజీలో ఎండి.సజ్జనార్ ఆదేశాల మేరకు డిపోలోని ఉద్యోగులందరికీ వన భోజనాల కార్యక్రమం డిపో మేనేజర్ విజయ మాధురి ఏర్పాటు చేశారు. ఉద్యోగులంతా ప్రశాంతమైన వాతావరణంలో కలిసి భోజనం చేసి, ఆటపాటలు, నృత్యాలతో ఆడి పాడి సంతోషంగా గడిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. సూపర్‌వైజర్లు, ఆఫీస్ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు, ప్రైవేట్ బస్‌డ్రైవర్లు, గ్యారెజీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జన్మదినం సందర్బంగా గోపులాపూర్‌లో రక్తదాన శిబిరం

బుగ్గారం,ప్రభాతవార్త :

బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా గోపులాపూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు.ఇట్టి కార్యక్రమంలో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ పాల్గొని రక్తదానం చేశారు.ఈ రక్తదాన కార్యక్రమంలో బుగ్గారం మండలంలోని వివిధ గ్రామాల యువకులు పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఓయూ జెఏసి చైర్మన్ కండ్లే మధన్,మండల యూత్ అధ్యక్షులు బీర్‌పూర్ తిరుపతి,గ్రామ శాఖ అధ్యక్షులు గోవిందుల రమణ,ఉపాధ్యాక్షులు నగునూరి నర్సగౌడ్,నియోజకవర్గం యూత్ కార్యదర్శి సిగిరి అంజిత్‌కుమార్,జిల్లా కార్యదర్శి శంకర్,గుగ్గిళ్ల చెంద్రయ్య,గజ్జెల విజయ్, రంజిత్,గైని శ్రీనివాస్,గోవిందుల ఐలయ్య, నారాయణ ,రాజన్న,మరిపెల్లి రాజేశ్వర్‌రెడ్డి, బీర్‌పూర్ శ్రీనివాస్,కండ్లె అంజి,ఉప్పు హరీష్, పవన్‌గౌడ్,గణేష్,దావనందుల రవి,తుమ్మల రాజేష్,చిట్ల సంతోష్,దూడ కిరణ్,వెంకట్,నక్క శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

కొత్తగూడెం, జనవరి 5 - ప్రభాతవార్త:

భారత రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ ప్రాంతమైన అన్నపురెడ్డిపల్లి మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగాలు గిరిజనులతో భరీనత చేయాల్సి ఉండగా ఏజెన్సీ చట్టానికి విరుద్ధంగా గత హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ సమీప బంధువైన బీసీ సామాజిక వర్గానికి చెందిన దుర్గాభవాని అనే ఆమెకు ఏఎన్ఎం ఉద్యోగం ఇవ్వడంపై విచారణ జరిపించాలని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు కోరారు. వైద్య ఆరోగ్యశాఖలో జరిగిన అవకతవకలపై పూర్తి విచారణ జరిపించాలని మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ నాయక్, కుశాల్ నాయక్, కుమార్ నాయక్, బాలు నాయక్, సంతోష్ నాయక్, గని నాయక్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బర్త్‌డే వేడుకలు

### జగిత్యాల పాత్రికేయుల ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

మాజీ మంత్రి,కాంగ్రెస్ సీనియర్ నేత,కరీంనగర్ పట్టభద్రుల శాసన మండలి సభ్యులు తాటిపర్తి జీవన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను పాత్రికేయులు శుక్రవారం ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి,పాత్రికేయులు పెండెం మహేంధర్,పాత్రికేయుల ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి 73వ జన్మదిన వేడుకలను జగిత్యాల అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ యువ నాయకులు తాటిపర్తి రాంచంద్రారెడ్డి,తాటిపర్తి పరిక్షిత్ రెడ్డిలు జీవన్‌రెడ్డి బర్త్‌డే కేక్ కట్ చేసి అందరికీ తినిపించారు.ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్



అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న జగిత్యాల జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు,ఇతర సంక్షేమ పథకాలను అందించడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో మాట్లాడి పరిష్కరించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కోరారు.కార్యక్రమంలో జగిత్యాల సీనియర్ పాత్రికేయులు సాక్షి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కందుకూరి శశిధర్,వార్త బ్యూరో ఎల్లాల రాజేంధర్‌రెడ్డి,బెజ్జంకి సంపూర్ణచారి, పన్నాల లక్ష్మారెడ్డి,సిరిసిల్ల వేణుగోపాల్,రాగుల గోపాలచారి, రాజ్‌కుమార్, రంజిత్, బాన మహేష్,కాంగ్రెస్ నాయకులు గాజుల నగేష్,పులిరామ్,ఎన్నం మధుకర్‌రెడ్డి,వంగల అమర్,గంగాధర్,దయ్యాల శంకర్,మారు గంగారెడ్డి,పన్నీర్ సతీష్,మ్యానపురి మహేష్,దరి,ముష్కరి బాలాజీ,తదితరులు పాల్గొన్నారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

# జగిత్యాల వార్త

## ప్రమాదకరంగా గొయ్యి

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*



కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో మంచినీటి పైప్‌లైన్ గేట్‌వాల్ పగిలిపోగా,గేట్ వాల్ మరమ్మత్తుల కోసం తవ్విన గోతి పూడ్చకపోవడంతో గోతి ప్రమాదకరంగా మారడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నెల రోజుల క్రితం గోతిని తవ్వి నిర్లక్ష్యంగా వదిలేశారు. పంచాయతీ సెక్రెటరీ,సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళలో వృద్దులకు, ఉదయం పూట చిన్నపిల్లలకు ప్రమాదకరం, ఇప్పటికైనా ప్రమాదకరంగా మారిన గోతిని పూడ్చాలని వార్డు ప్రజలు గ్రామస్తులు కోరుతున్నారు.

## విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి

### ప్రొ.కోదండరాంకు వినతి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రొ.కోదండరాంకు తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ జాక్ అధ్యక్షులును కలిసిన డా.తోడేటి శ్రీకాంత్ గౌడ్ ప్రొ.జాతీయ బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాక్షులు వినతిపత్రం అందజేశారు.ప్రొ.కోదండరాంను కలిసి వినతి పత్రం ఇచ్చి వారి ద్వారా అభ్యర్థలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా కోరడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్నటువంటి 2124 ప్రొ.310,అసోసియేట్ ప్రొపెసర్లు 774 అండ్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు 1040 టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం,ప్రజాపాలన 6 గ్యారెంటీలు ధరఖాస్తులో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు,250 చదరపు గజాల ఇంటి స్థలం అనే గ్యారంటీలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటే సంబంధిత ఎఫ్ఐఆర్ నెంబర్ ఉండాలనే నిబంధన ఉంది.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసిన చాలా మంది ఉద్యమకారులకి ఎఫ్ఐఆర్ పోలీస్ కేసు నమోదు కాలేదు.కాబట్టి ఈ నిబంధనను తొలగించి,ఉద్యమకారుల జాక్‌తోకమిటీ వేసి నిజమైన ఉద్యమకారులను గుర్తించాలి.ఈ కార్యక్రమంలో కుర్రా మహేష్‌కుమార్,షేక్ ఫరీద్ పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ఇంటికి

### చేరుకున్న అయోధ్య శ్రీరాముల వారి అక్షింతలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలో గడపగడపకు అయోధ్య రామయ్య వారి అక్షింతలు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ నివాసానికి చేరాయి.ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సతీమణి రాధిక సంజయ్ శ్రీరాముల వారి అక్షింతలు స్వీకరించారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

### జీవన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపేందుకు క్యూ కట్టిన అభిమానులు,కార్యకర్తలు

### వందలాది మంది అభిమానులు,కాంగ్రెస్ కార్యకర్తలు,కుటుంబ సభ్యుల మధ్య కేక్‌కట్ చేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

### క్రేన్‌సాయంతో గజమాలతో సన్మానించిన అభిమానులు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకొని జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు తరలివచ్చి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ నాయకులు,ఉదయం 6 గంటల నుండే వందలాది మంది అభిమానులు,కుల సంఘాల నాయకులు,పోలీస్ అధికారులు,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి పూలబొకెలు అందించి,శాలువాతో సన్మానించారు. కేక్‌కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు.జీవన్‌రెడ్డి జిందాబాద్ కాంగ్రెస్‌పార్టీ జిందాబాద్ అంటూ అభిమానులు నినాదాలు చేశారు.వందలాది మంది అభిమానులు నినాదాల మధ్య ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని గజమాలతో ఘనంగా సన్మానించారు.అభిమానుల మధ్య శాంతి కపోతాన్ని ఎగుర వేశారు.నిరుపేద విద్యార్థులకు నోట్‌బుక్కులు,పెన్నులు పంపిణీ చేశారు.

## నల్లగొండ శ్రీలక్ష్మినరసింహస్వామి హుండీ లెక్కింపు

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*



కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలోని శ్రీ లక్ష్మినరసింహస్వామి దేవస్థానం దేవాలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు జరిగింది.హుండీ లెక్కింపులో 3,21,398 రూపాయలు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ చైర్మన్ సిహెచ్ సత్యనారాయణరావు, దేవాలయ కార్యనిర్వాహణ అధికారి ఎ.మారుతి,దేవాలయ అర్చకులు,సిబ్బంది,దేవదాయ ధర్మాధాయ శాఖ సహాయ కమిషనర్ ఎ.చంద్రశేఖర్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఎమ్మార్పిఎస్ నాయకుడు మృతి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి దుమాల పెద్ద గంగారాం శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఎమ్మార్పిఎస్‌లో పలు సేవలందించిన గంగారాం మృతి తీరని లోటు అని పలువురు నేతలు అన్నారు.గంగారాం మృతి పట్ల నాయకులు సంతాపం తెలియజేశారు .కండ్లపల్లిలో గంగారాం మృతి విషాదఛాయలు నెలకొన్నాయి.

## సకాలంలో పెన్షన్ చెల్లింపులు


### టి పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తొలి నెలలోనే ఉద్యోగులకు,పెన్షనర్లకు వేతనాలు,ఫించన్ల చెల్లింపుల తొలి అనుకూల విధానం అమలు కావడం పట్ల తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తమ అసోసియేషన్ తరపున హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వేతన జీవులకు ఊరట నిచ్చే ఈ విధానం ప్రతినెలా కొనసాగాలని ప్రభుత్వంను కోరారు.జగిత్యాల జిల్లాలో పెన్షనర్లకు ఈరోజు పెన్షన్ చెల్లింపులు వారి వారి పెన్షనర్ల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయన్నారు.అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షుడు పిసి హన్మంతరెడ్డి,ఉపాధ్యాక్షులు వి.ప్రకాష్,ఎండి యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.అశోక్‌రావు,మహిళా కార్యదర్శి బోబ్బాటి కరుణ,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,సయ్యద్ యూసుఫ్,ఎండి ఎక్బాల్,కండ్లె గంగాధర్,గంగ రెడ్డి,మురళీధర్,తదితరులు పాల్గొన్నారు.




# అధికారులు అంకిత భావంతో పనిచేయాలి



మల్లాపూర్ - ప్రభాతవార్త :
అధికారులు అంకిత భావంతో పనిచేసినప్పుడే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేదప్రజలకు అందుతాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం మండలంలోని పాతదాంరాజ్‌పల్లి, సంగెం శ్రీరాంపూర్, ఓబులాపూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారిందని గత ప్రభుత్వ హాయంలో పనిచేసినట్లు అధికారులు పనిచేస్తే కుదరదని పారదర్శకంగా పనిచేసి ప్రజలకు మరింత మేలు చేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యం కూడా ప్రజలకు మేలు చేయడమేనని ఈ విషయాన్ని గుర్తించి అధికారులు విధులు నిర్వర్తించాలన్నారు. పేదల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ ద్వారానే పేదలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుండ్ర శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లుగజ్జి గంగారెడ్డి, బాపురెడ్డి, రాజగౌడ్, లింగం రాజరెడ్డి, శేఖర్‌రెడ్డి, రాజరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు




మెట్‌పల్లి - ప్రభాతవార్త :
మెట్‌పల్లి మండలంలోని రంగారావుపేట, విట్టంపేట్ గ్రామాల్లో శుక్రవారం జరిగినటువంటి ప్రజాపాలన గ్రామసభలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ అర్హులందరూ కూడా తమ దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించాలని కోరారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని గత ప్రభుత్వ పాలనలో వ్యవహరించిన విధంగా వ్యహరించరాదని పేద ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని పాదర్శకంగా పనిచేయాలని తెలిపారు. ఇట్టి అవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులు గతంలో కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని దృష్టిలో పెట్టుకుని విధులు నిర్వర్తించాలని పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా పారదర్శకంగా పనిచేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, నాయకులు అంజిరెడ్డి, అంజయ్య, చిరంజీవి, పూల్ సింగ్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ సేవా సమితి ఆధ్వర్యంలో పలువురికి సన్మానం




మల్లాపూర్ - ప్రభాతవార్త :
మార్కండేయ సేవా సమితి ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన అందె ఉదయ్ ఎంబిబిఎస్ పూర్తి చేసి రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందించడం, కోరుట్ల నియోజకవర్గంలో పిజిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన ఆడెపు శృతిని పద్మశాలి అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నటువంటి చెన్న నర్సయ్యలకు మార్కండేయ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు అవార్డు గ్రహీతలు మార్కండేయ సేవా సమితికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో గ్రామానికి సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వీరబత్తిని శ్రీనివాస్, దువ్వ నవీన్, బండి రవీంధర్, సత్యం, ప్రభాకర్, రాజేష్, మల్లేస్, నరేష్, నాగరాజు, శ్రీనివాస్, రణధీర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి



మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :
మెట్‌పల్లి పట్టణంలో 25వ వార్డులో జరిగిన ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించి వార్డు ప్రజలకు ఆరు గ్యారంటీల గురించి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు శుక్రవారం వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, వార్డు కౌన్సిలర్ మర్రి సహదేవ్, కాంగ్రెస్ నాయకులు రాంప్రసాద్, పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, పూదరి రాముగౌడ్, ఎంఎ ముకీం, యామ రాజయ్య, ఎండి షాకీల్, దుర్గం శేఖర్, కంబ సురేష్, సోమిడి శివ, ఇల్లెందుల రమేష్, వన్నెల శశి, సతీస్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ఘనంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి శుక్రవారం పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, నాయిని సురేష్, జెట్టి లక్ష్మణ్, పుల్లూరి వెంకటేష్, బర్ల రమేష్, ఎండి ముజిబుద్దిన్, బండి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా.బెజ్జారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో...**

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని పట్టణంలోని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బెజ్జారపు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి శుక్రవారం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ హాఫీజ్, ఇల్లెందుల రాజు, కాంతం రాజం, కంబ సురేష్, పిడుగు తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
మెట్‌పల్లిలో రెండు అక్రమ ఇసుక ట్రాక్టర్లు, ఒక ఇసుక టిప్పర్ పట్టుకున్నట్లు మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి శుక్రవారం తెలిపారు. కాగా కోరుట్ల మండలం నాగులపేట నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వీటిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జువ్వాడి



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, అల్లూరి మహేంధర్‌రెడ్డి, వేములవాడ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్‌లు శుక్రవారం కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోరుమంతుల ప్రవీన్, రాజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తీగలవేణిలో దారుణం

# కొడుకు చేతిలో తండ్రి హత్య

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త

కన్న కొడుకే కాలయముడయ్యాడు. తండ్రి అన్న కనీస విచక్షణ, ప్రేమ లేకుండా దారుణంగా హతమార్చాడు. ఈ సంఘటన మండలంలోని తీగలవేణి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తీగల వేణి గ్రామంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం లో పూజారిగా వ్యవహరిస్తున్న కందాళం లింగాచారి (70)పై ఆయన చిన్న కుమారుడు కందళం రమేష్ ఆస్తి తగాదాల నేపథ్యంలో గురువారం రాత్రి దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన లింగాచారి అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రితో గొడవ పడిన రమేష్ అతనిపై బండరాయితో దాడి చేసి తీవ్రంగా గాయపరచినట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. లింగాచారి పెద్ద కుమారుడు బ్రహ్మ చారి ఫిర్యాదు మేరకు రమే ష్‌పై శుక్రవారం కేసు



నమో దు చేసి విచారణ జరుపుతు న్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గత కొంత కాలంగా రమేష్ భార్య ఆమె పుట్టిని ంట్లో ఉంటోందని, దానికి తన తండ్రి లింగాచారే కారణ మన్న ఆవేశంతో రమేష్ తన తండ్రిపై దాడి చేసాడన్న మరోమాట కూడా గ్రామస్తులు చెపుతున్నారు.

# పత్తిపాక గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ

నెక్కొండ, జనవరి 5, ప్రభాతవార్త

మండలంలోని పత్తిపాక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన గ్రామ సభ ఉదయం 10 గంటలకు సర్పంచ్ శ్రీమతి లావుడ్య సరిత తిరుమల్ అధ్యక్షతన గ్రామసభ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, జెడిపి మండల స్పెషల్ ఆఫీసర్ వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు. సర్ప ంచ్ సరిత తిరుమల్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి మహాలక్ష్మి స్కీమ్ కింద ప్రతి కుటుంబంలోని మహిళకు ప్రతి నెల 25 వందల రూపాయల ఆర్థిక సహాయం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా కింద ప్రతి ఏటా ప్రతి రైతుకు ఎకరానికి 15000 రూపాయలు ఆర్థిక సహాయం ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలము, ఐదు లక్షల రూపాయల అమలు గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ వినియోగము, గ్రామంలో చేయూత పథకం కింద ప్రతి నెల వృద్ధాప్య పెన్షన్, ఇతర పెన్షన్లకు ప్రతి నెల 4వేల రూపాయలు పైన తెలిపిన అభయహస్తము గ్యారంటీ దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పేర్ల నమోదు నమోదు చేసుకొని రసీదు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో



నాగరాజు, ఏవో శ్రీనివాస్, ఐకేపి ఏపీఎం ఒంటేరు రాకేష్, పంచాయతీ కార్యదర్శి బోడ సురేష్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు కోఆప్షన్ నెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అభయహస్తం సద్వినియోగం చేసుకోండి

నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో అభయ హస్తం పథకంను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలో 20, 21 డివిజన్‌లలో ప్రజాపాలన కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ ప్రజానలన అధికారులు ఎంఈవో రత్నమాలు, ఏవోటీ.క్రిష్ణకుమార్‌తో కలిసి పాల్గొని అభయహస్తం దరఖాస్తులను స్వీక రించారు. అనంతరం వేముల సాంబ య్యగౌడ్ మాట్లాడుతూ పథకాలు అమలులో అక్రమాలకు తావులేదని, ప్రజలు ఆందోళన చెందవద్దని రేపటి వరకు ప్రజలకు అప్లికేషన్ అవకాశం ఉందని ఇది ఆరంభం మాత్రమేనని ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఇలాంటి ప్రజాపాలన కార్యక్రమాలు కొనసాగుతాయి దరఖాస్తు చేసుకొని వారు మళ్లీ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని ఆధార్ కార్డులో ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ అని అభ్యరంతరం ఏమి ఉండదని దాని కోసం మీసేవ సెంటర్ల వద్ద ఆధార్ సెంటర్‌ల వద్ద గుమి కూడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వస్తాయని నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి నాయకత్వంలో ప్రజలకు పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్పీలు మున్సిపాలిటీ అధికారులు, మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, 21వ



డివిజన్ కాంగ్రెసన పార్టీ నాయకులు దండెం రతన్‌కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగంగౌడ్, పట్టణ కార్యదర్శి కొంగీస మదన్, నాంపెల్లి వెంకటేశ్వర్లుగౌడ్, సాయిపటేల్, ఉత్తంకుమార్, జీజుల కార్తిక్ పాల్గొన్నారు.

# ముత్తోజిపేటలో రైతులకు అవగాహన సదస్సు

నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త

మండలంలోని ముత్తోజిపేట గ్రామంలో నర్సంపేట పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఆఫ్కో నానో యూరియా, ఇఫ్కో నానో యూరియా డిఎపి కంపెనీ ఇఫ్కో జిల్లా మేనేజర్ విశాల్ షిండేచే రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా విశాల్ షిండే మాట్లాడుతూ ఏళ్ల తరబడి రసాయనిక ఎరువులు అధిక మొత్తంలో రైతులు వినియోగిస్తున్నారు. ఇది ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా భావించి ప్రభుత్వం డీఏపి తయారు చేయాల్సిందిగా నిర్ణయించిందన్నారు. ఇది రెండేళ్ల క్రింద యూనియాను మార్కెట్లోకి విడుదల చేసింది ఇప్పుడు డిఏపిని కూడా మార్కెట్లో విడుదల చేసిందని అన్నారు. వీటిని ద్రవ రూపంలో రైతులకు రవాణా ఛార్జీలు, ప్రభుత్వానికి గోదాముల కిరాయిలు కూడా తగ్గుతాయని అంతేకాకుండా రైతులకు పెట్టుబడి కూడా చాలావరకు తగ్గుతుందని అన్నారు. ఒక




ఎకరానికి అర లీటర్ నానో డీఏపీ సరిపోతు ందన్నారు. దీని ఖర్చు 600 తో అయిపోతుంది శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రసాయనిక ఎరు వులు ఒక ఎకరానికి రెండు డీఏపీ బస్తాలు అవసరం ఉంటుంది. దాని ఖర్చు సుమారు 3వేల దాకా అవుతుందని, ఇఫ్కో డిఏపి అయితే అర లీటర్ మాత్రమే సరిపోతుందని దీంతో రైతుకు డబ్బు ఆదావుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సహకార సంఘం ఛైర్మన్ మోర్తాల మోహన్‌రెడ్డి, రైతులు గంగిడి మోహన్‌రెడ్డి, చెట్ల రమేష్, మట్ట బుచ్చిరెడ్డి, మోహన్‌రెడ్డి, అశోక్, గంగిడి శ్రీనివాస్‌రెడ్డి, కంపెల్లి విజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## నాగేపల్లికి చేరుకున్న అయోధ్య రామయ్య తలంబ్రాలు



రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి అయోధ్య రామ మందిరం నుండి అయోధ్య రామయ్య తలంబ్రాలు శుక్రవారం చేరుకు న్నాయి.అయోధ్య రామ మందిరం నుండి తీసుకువచ్చిన రాములవారి అక్షింతలు సర్పంచ్ కొండవే ఓదెలు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి సెంటినరీకాలనీ లోని శ్రీకోదండరామాలయం నుండి నాగేపల్లి లోని శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయం వరకు మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో,డీజే సౌండ్స్ తో శోభయాత్ర నిర్వహించారు. హనుమాన్ ఆలయంలో తలంబ్రాలు పెట్టి ప్రత్యేక పూజలు జరిపించారు.అనంతరం శనివారం ఉదయం ఇంటింటికి పంపిణీ చేయనున్నట్లు సర్పంచ్ తెలిపారు.గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని,శ్రీ రాముని కరుణ కటాక్షాలు ప్రతి ఒక్కరికి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ వేగోళవు శ్రీనివాస్,కమిటీ సభ్యులు గద్దల శంకర్,కొండవేణ ప్రభాకర్ యాదవ్ గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.

## రామనామ జపంతో మారుమ్రోగిన ముద్దునూరు గ్రామం

దుగ్గొండి, జనవరి 5, ప్రభాతవార్త

మండలంలోని ముద్దునూరు గ్రామంలో శ్రీరామ సంకీర్తనల జపంతో భక్తుల కోలాహలంతో శ్రీరామ అక్షత శోభాయాత్ర శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. అయోధ్య రామమందిర తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామానికి వచ్చిన సీతారాములోరి అక్షతలను, గ్రామంలో ఇంటింటికి భక్తులు వితరణ చేశారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లిన అక్షతలకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికడంతో పాటు జల ఆరగింపు చేశారు. రామనామ సంకీర్తనలు అంజనేయస్వామి దండకాలతో ముద్దునూరు గ్రామ భజన పారవశంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాచర్ల దేవేందర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి బల్లెపల్లి రాము, టెంపుల్ చైర్మన్ కొంగర కరుణాకర్, రేవూరి వీరేందర్‌రెడ్డి, చేరాలు, సుమన్, సాంబయ్య, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చెన్నారావుపేట, జనవరి 5, ప్రభాతవార్త

గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని లింగగిరి గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్ అన్నారు. కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని గ్రామసర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు కావడం ఎంతో సంతోషమన్నారు. ఈ కేంద్రం ద్వారా శిక్షణ పొంది మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలన్నారు. తద్వారా కుటుంబానికి ఎంతో ఆర్థిక సపోర్టు లభిస్తుందన్నారు. అరుణాదేవి, రేణుకదేవి, లక్ష్మణ్‌ఉషాదేవిల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాసరావు, శ్రీను, టెక్నికల్ మేనేజర్ సంతోష్, మైదం చిరంజీవి, అంగన్వాడీ టీచర్ పూల తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు కోర్టులకు భౌతికంగా హాజరు కానక్కరలేదు

- సుప్రీంకోర్టు సూచన

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** సాక్ష్యాల నమోదుతో కూడిన న్యాయపరమైన విచారణలో తప్ప ప్రభుత్వ అధికారులు,ఉద్యోగులు భౌతికంగా న్యాయ స్థానాలకు హాజరు కానక్కరలేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని న్యాయవాది,తెలంగాణ ఆల్‌సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు.ప్రభుత్వ అధికారులను,ఉద్యోగులను కోర్టులకు పిలిపించడం,వస్త్ర ధారణపై వ్యాఖ్యలు చేయడంపై సుప్రీంకోర్టు కీలక మార్గదర్శకాలు జారీ చేసింది.అధికారులను కించపరిచేలా మాట్లాడడం,వారి వేషాదారణపై వ్యాఖ్యలు చేసే విషయంలో జాగ్రత్తగా ఉండాలని కింది కోర్టులను హెచ్చరించింది.కోర్టు ముందు హాజరు కావాలని జారీచేసే సమన్ల విషయంలోనూ మార్గదర్శకాలు పాటించాలని స్టాండింగ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను బుధవారం విడుదల చేసింది.ఏకపక్షంగా కోర్టులకు పిలిపించడంలో ప్రభుత్వ అధికారులకు మినహాయింపు ఇవ్వాలని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్,జస్టిస్ జెబి పార్థీవాలా,జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది.మార్గదర్శకాలను దేశంలోని అన్ని కోర్టులు తప్పనిసరిగా అనుసరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.గత ఏడాది ఇద్దరు సీనియర్ అధికారులు హాజరు కావాలని అలహాబాద్ హైకోర్టు సమన్లు జారీ చేసింది.దీన్ని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సవాల్ చేసింది.దీనిపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది.ప్రభుత్వ అధికారులను తరుచుగా కోర్టులకు పిలిపిస్తే ప్రజలకు అందించే సేవలకు ఇబ్బందులు కలుగుతాయని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది.ఆఫీడవిట్ల ద్వారా సమస్యలను పరిష్కరించే విషయాన్ని ఆలోచించాలని సుప్రీంకోర్టు కింది కోర్టులకు సూచిందని హరి అశోక్‌కుమార్ వివరించారు.



# ప్రజా పాలన సదస్సులలో ప్రతి దరఖాస్తును స్వీకరించాలి

- అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు అందేలా చూడాలి
- ప్రజా పాలన సదస్సుల పరిశీలనలో జిల్లా నోడల్ అధికారి దేవసేన



**వేములవాడ, ప్రభాతవార్త:** సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారందరికీ లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన సదస్సులలో ప్రజలు అందించే దరఖాస్తుల డేటా ఎంట్రీ క్వాలిటీగా జరిగేలా చూడాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజా పాలన నోడల్ అధికారి శ్రీ దేవసేన అధికారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం ఆమె వేములవాడ మున్సిపాలిటీ పరిధి 25వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజా పాలన వార్డు సదస్సును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమీతో కలిసి పరిశీలించారు. సదస్సులో ఏర్పాటు చేసిన కౌంటర్‌లు, మౌళిక సదుపాయాలు, వచ్చిన దరఖాస్తుల వివరాలను కలెక్టర్ అనురాగ్ జయంతి నోడల్ అధికారికి వివరించారు. అనంతరం ఆమె దరఖాస్తుదారులతో స్వయంగా మాట్లాడారు. ఆరు గ్యారెంటీలలో ఉన్న స్కీంలు ఏంటని వృద్ధురాలు వజ్రమ్మను ప్రశ్నించారు. ఆమె తబడకుండా స్కీంల ప్రయోజనాల గురించి చెప్పడంతో అభినందించారు. దరఖాస్తు ఫారంలో ఏ స్కీంలకు టిక్ చేశారు అని పలువురు దరఖాస్తుదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల గురించి ప్రజలకు ఆమె వివరించారు. అనంతరం వేములవాడ మండలం రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సదస్సును పరిశీలించారు. దరఖాస్తుల డేటా ఎంట్రీపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. డేటా ఎంట్రీకి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎక్కువ కంప్యూటర్‌లు, మ్యాన్ పవర్‌ను పెట్టుకొని వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. ఎడిట్ ఆప్షన్ లేనందున డేటా ఎంట్రీ క్వాలిటీగా జరిగేలా చూడాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తు వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో పొందు పరుస్తూ ప్రతి అర్జిదారుడికి తప్పనిసరిగా రశీదు అందించాలని, వారు ఏయే పథకాలకు దరఖాస్తు చేశారనే వివరాల వద్ద రశీదు ఫారంలో టిక్కులు పెట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన గ్రామ, వార్డు సదస్సుల ద్వారా అర్హులైన వారి వివరాలు సేకరించి, వారికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నోడల్ అధికారి దేవసేన అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూన్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్, మహేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.

# కరీంనగర్ పార్లమెంటు బరిలో యువనేత


- అధిష్టానం పరిశీలనలో దుద్దిళ్ల శ్రీనుబాబు పేరు
- ఉమ్మడి జిల్లాలో ఉన్న సంబంధాలు కలిసివచ్చే అంశం
- శ్రీనుబాబు పట్ల యువకుల్లో ప్రత్యేక ఆకర్షణ

**మంథని - ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న రెండు పార్లమెంటు స్థానాలు ఉండగా కరీంనగర్ పార్లమెంటు స్థానం నుండి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పేరును పార్టీ అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. దుద్దిళ్ల శ్రీనుబాబుకు ఉమ్మడి జిల్లాలోని వివిధ అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉన్న సంబంధాలు అదేవిధంగా యువతలో శ్రీనుబాబు పట్ల ఉన్న ప్రత్యేక అభిమానం క్రేజీని దృష్టిలో ఉంచుకుని శ్రీనుబాబును కరీంనగర్ పార్లమెంటు బరిలో దింపటానికి అదిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో తన సోదరుడు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విజయం కోసం తనదైన శైలిలో ప్రత్యేకంగా ప్రచారం నిర్వహించటంతో పాటు అన్నితానై నిలుస్తూ 5సార్లు శ్రీధర్‌బాబు విజయం వెనుక శ్రీనుబాబు ఉన్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రి పదవులు నిర్వహిస్తున్న శ్రీధర్‌బాబు రాష్ట్ర రాజధానిలో బిజిబిజీగా ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహిస్తుంటే మంథని నియోజవర్గం ప్రజలకు ఏలాంటి సమస్యలు రాకుండా శ్రీనుబాబు నియోజకవర్గంలో పర్యటిస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారిలో నూతనోత్సాహాన్ని నింపుతున్నారు. అదేవిదంగా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు బరిలో శ్రీనుబాబును నిలిపితే తన సోదరుని గెలుపు కోసం రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యక్షంగా ప్రచారంలో ఉంటూ సోదరున్ని విజయ తీరాలకు చేరుస్తాడని అధిష్టానం భావిస్తుంది. అన్ని వర్గాలకు అనుకూలంగా ఉంటూ ఏలాంటి గ్రూపు రాజకీయాలు లేకుండా అందరిని కలుపుకుని పోతున్న మంత్రి శ్రీధర్‌బాబుకు తన సోదరున్ని కరీంనగర్ పార్లమెంటు స్థానం నుండి గెలిపించుకోవటం పెద్ద కష్టం కాకపోవచ్చునని భావిస్తున్నారు. కరీంగనర్ పార్లమెంటు అభ్యర్థిగా అధిష్టానం దృష్టిలో పులువురి పేర్లు ఉన్నను దానిలో దుద్దిళ్ల శ్రీనుబాబు పేరు ప్రధానంగా వినవస్తుంది. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కరీంనగర్, వేములవాడ, సిరిసిల్లా, మానకొండూర్, చొప్పదండి, హుజూరాబాద్, హుస్నాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా వీటిలో సిరిసిల్లా, కరీంనగర్, హుజూరాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్లు మాత్రమే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. మిగిలిన నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇటీవలి ఎన్నికల్లో గెలిచారు. జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరును కరీంనగర్ ఎంపి స్థానానికి పరిశీలించగా జీవన్‌రెడ్డి ఎంపిగా పోటీచేయటానికి ఆసక్తి చూపటం లేదు. రాష్ట్ర మంత్రి వర్గంలో జీవన్‌రెడ్డికి అవకాశం కల్పించే సూచనలు ఉండటంతో పోటీకి పెద్దగా ఆసక్తి చూపటం లేదని తెలుస్తుంది. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఓడిపోయిన అభ్యర్థులు కూడ కరీంనగర్ ఎంపీ స్థానానికి యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పేరును అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలోని అన్ని సెగ్మెంట్ల ఓట్లు కలిపితే కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ ఓట్లు వచ్చాయి. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పింపటంతో పాటు ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ. 2లక్షల నుండి రూ. 10లక్షలకు పెంచటం అదేవిధంగా ప్రజాపాలన కార్యక్రమంలో బాగంగా ఆరుగ్యారెంటీ పథకాలకు ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించటం లాంటి కార్యక్రమాలు చేపట్టడం మూలంగా ప్రజల్లో మరింత పట్టు కాంగ్రెస్ పార్టీకి వచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. అందుచేత వివాదరహితునిగా పేరుండి అందరిని కలుపుకుపోయు నాయకుడు తన సోదరుడి నుండి రాజకీయ లక్షనాలు పునికి పుచ్చుకున్న యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబును కరీంనగర్ పార్లమెంటు స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దింపి ఢిల్లీకి పంపించాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తుంది. మంథని నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, యువకులు శ్రీనుబాబుకు కరీంనగర్ పార్లమెంటు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్టానం బరిలో దింపాలని కోరుకుంటున్నారు.



# అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**చొప్పదండి ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తులను సిబ్బంది ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈ మేరకు చొప్పదండి మున్సిపాలిటిలో నిర్వహిస్తున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని వారు సందర్శించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం క్రింద డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను సిబ్బంది ఆన్‌లైన్‌లో తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తులను ఉదయం, మద్యాహ్నం రెండు షిప్టులలో ప్రతి రోజు ఆపరేటర్ 750 డేటాను ఎంట్రీ చేయాలని అన్నారు. ఆన్‌లైన్ లో డాటా ఎంట్రీ చేసే సమయంలో ఎటువంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ప్రతి దరఖాస్తు ఫారం ఆన్‌లైన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ,మున్సిపల్ కమీషనర్ పి. శాంతి కుమార్, తహసీల్దార్ జక్కని నరేందర్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# క్రీడలతో మాసిక ఉల్లాసం పెంపోందుతుంది





- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్
- ఫ్రెండ్లి పోలీస్ వర్సస్ సిరిసిల్ల ప్రెస్ క్లబ్ క్రికెట్ మ్యాచ్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** క్రీడలతో మాసిక ఉల్లాసం పెంపోందుతుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. ఫ్రెండ్లి పోలీస్,సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో శుక్రవారం కాలేజి మైదనంలో క్రికెట్ మ్యాచ్‌ను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ప్రారంభించారు.టాస్ గెలిచిన సిరిసిల్ల ప్రెస్ క్లబ్ టీం సభ్యులు బ్యాటింగ్ ఎంచుకొని 10 ఓవర్లలతో 83 పరుగులు చేశారు.ఉల్లసంగా మ్యాచ్ కొనసాగింది. పోలీస్ టీం బ్యాటింగ్ ప్రారంభించి నిర్ణత 11 ఓవర్లులో 7 వికెట్స్ కోల్పయి 84 పరుగులు చేయడంతో పోలీస్ జట్టు 4 వికెట్ల్ తేడతో విజయం సాధించారు. అనంతరం విజేతలకు అదనపు ఎస్పి చంద్రయ్య బహుమతులను అందజేశారు. మ్యాన్ అప్ ది మ్యాచ్ ప్రెస్ క్లబ్ టీం కిరణ్‌కు జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ నిత్యం బిజిగా ఉండే పోలీస్‌లు జర్నలిస్టులకు క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని అన్నారు. ప్రెస్,పోలీస్ మధ్య కో ఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని అన్నారు.ప్రతి ఒక్కరికి ఆట విడుపుతో పాటు టీం స్పిరిట్ వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి ఉదయ్ రెడ్డి, నాగెంద్రచారి,ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అకుల జయంత్,మల్లికార్జున్, టివి నారాయణ, సత్యనారయణ రెడ్డి,భద్రచలం,ఇస్మాత్, మధు, గరదాసు ప్రసాద్,ప్రసాద్, కాశినాథ్,పరకాల ప్రవిణ్, రవికుమార్, ప్రెస్ల్ క్లబ్ సభ్యులు,పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

# అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తులను ఆన్లైన్‌లో నమోదు చేయాలి





- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రజాపాలన అభయ హస్తం కార్యక్రమం ద్వారా స్వీకరించిన 6 గ్యారంటీల దరఖాస్తులను శనివారం నుండి ఆన్లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శుక్రవారం కొత్తపల్లి, చొప్పదండి మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న ప్రజాపాలన ఆరు గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను ఆమె పరిశీలించారు. అభయ హస్తం కింద డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తులను ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్ట్‌లలో ప్రతిరోజు ఆపరేటర్ 750 డేటాను ఎంట్రీ చేయాలన్నారు. ఎంట్రీలలో తప్పులు దొర్లకొండ చూడాలని, ప్రతి దరఖాస్తు ఫారం ఆన్లైన్‌లో నమోదు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, చొప్పదండి మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమీషనర్లు వేణుమాధవ్, శాంతా కుమార్, తహసిల్దార్ నరేందర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల, ఆసుపత్రికి కావలసిన సహకారాన్ని ప్రాధాన్యత క్రమంలో అందిస్తాం





- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ప్రభాతవార్త:** కరీంనగర్ మెడికల్ కళాశాల, ఆసుపత్రికి అవసరమైన సహకారాన్ని ప్రాధాన్యత ప్రాతిపాదికన అందజేస్తానని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కరీంనగర్ మెడికల్ కాలేజీని జిల్లా కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్ వైద్య కళాశాలలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.లక్ష్మీ నారాయణ మెడికల్ కళాశాల భవనం, పరికరాలు, మౌలిక సదుపాయాలు, అధ్యాపకుల స్థితిని వివరించారు. ఎంబీబీఎస్ 1వ సంవత్సరం విద్యార్థులతో కలెక్టర్ సంభాషించారు. కలెక్టర్‌కు కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు శాలువా కప్పి సత్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్య కళాశాల, ఆసుపత్రికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని ప్రాధాన్యత ప్రాతిపదికన అందజేయుటకు కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శంతన్, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ లలితా దేవి, ఆర్ఎంఓ డాక్టర్ నవీన, డిప్యూ సూపరింటెండెంట్ డాక్టర్ ఉదయ్ ఆదిత్య, అధ్యాపకులు, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థులకు ప్రశంసా పత్రాల పంపిణీ

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరాటే క్రీడ చాలా పురతనమైనదని, ఆత్మరక్షణ క్రీడగా ఖ్యాతి గడించిడమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న క్రీడాగా చాలా మంది అభివర్ణిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కి చెందిన విద్యార్థులకు కరాటే బెల్టుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి హాజరై, మాట్లాడుతూ.. ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరిక్ష నిర్వహిస్తామని, అందులో ప్రతిభ కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో పాఠశాలలో నిర్వహింపబడిన 2వ దశ పోటీలలో అద్బుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు వివిధ స్థాయిల బెల్టులను ప్రధానం చేయడం జరిగిందని, వారికి త్వరలో 3వ దశ శిక్షణ ప్రారంభమవుతుందని చెప్పారు. 30 మంది



విద్యార్థులకు ఎల్లో బెల్ట్స్, 25 మంది విద్యార్థులకు ఆరెంజ్ బెల్ట్స్, 15 మంది విద్యార్థులకు గ్రీన్ బెల్ట్స్, 5 మంది విద్యార్థులకు బ్లూ బెల్ట్స్, 5 మంది విద్యార్థులు మెరున్ బెల్ట్స్‌ను గెలుచుకున్నారని అభినందించారు. భవిష్యత్‌లో నిర్వహించబోయే మరిన్ని దశలలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని నిరూపించి ఉత్తమంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరాటే చీఫ్ ఇన్స్‌స్ట్రక్టర్ వసంత్ కుమార్, ట్రేనర్, వివిధ బ్రాంచిల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయబృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి పొన్నం చేతుల మీదుగా నూతన జీపీ బిల్డింగ్స్‌ప్రారంభోత్సవం

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయ నూతన భవన ప్రారంభోత్సవం శనివారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా జరగనున్నట్లు సర్పంచ్ సన్నీల్ల వెంకటేశం, ఉపసర్పంచ్ అన్నాడి మల్లిఖార్జున్‌రెడ్డిలు తెలిపారు. గ్రామస్థులు, సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గం చిరకాల కోరిక తీరుతున్న వేళ శాశ్వత కార్యాలయ భవన నిర్మాణం చూడ ముచ్చటగా బాగుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ భవనం నూతన హంగులతో, మంచి డిజైన్ రంగులతో తీర్చి దిద్దారు. ఎన్నో ఏళ్ళుగా పాత కార్యాలయ భవనంలో ఇబ్బందులు పడ్డామని, ఇప్పుడు ఆ పరిస్థితి తప్పిందని సిబ్బంది అంటున్నారు. లంబాడిపల్లి గ్రామంలో కూడా నిర్మాణం పూర్తి కావడంతో గ్రామ పంచాయితీ కార్యాలయ నూతన భవన ప్రారంభోత్సవం జరుగుతుందని సర్పంచ్ నాగెల్లి వకుళ- లక్ష్మారెడ్డి తెలుపుతున్నారు.



## ఆన్‌లైన్ దరఖాస్తులు పరిశీలిస్తున్న ట్రైనింగ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలోని ఎమ్మార్వో, ఎంపిడివో కార్యాలయంలో ఆన్‌లైన్ దరఖాస్తులను సిబ్బంది పూర్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా ఎమ్మార్వో, ఎంపిడివో కార్యాలయంలో పనితీరు విధానాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి ఒక్కరు ఇచ్చిన గడువులోపు దరఖాస్తులను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఎమ్మార్వో పాలకుర్తి మాధవి, ఎంపిడివో గుండెబాబు, ఎంపివో గజ్జల విమల, ఆర్ఐలు అశోక్ రెడ్డి, శ్రీనివాస్, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలి

- బీజెపిని తిరస్కరిద్దాం, దేశాన్ని రక్షించుకుందాం
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీజేపీ ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు అనుసరిస్తుందని, దేశంలో విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటికారణ, కషాయికరణకు కుట్ర చేస్తున్న బీజేపిని తిరస్కరించి దేశాన్ని రక్షించుకోవాలని, బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ-2020) రద్దుకై ఏఐఎస్ఎఫ్, వామపక్ష విద్యార్థి సంఘాలు, 16 విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జనవరి 12న ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి తెలిపారు. శుక్రవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఛలో పార్లమెంట్ పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ.. నూతన జాతీయ విద్యా విధానం ఒక లోపల పుట్టా అని, కొత్త విధానాల పేరుతో పాత సాంస్కృతికి స్వస్తి పలుకుతున్నారని, విద్యా కాషాయకరణ, కార్పొరేటి కరణ, ప్రైవేటికరణకు కుట్ర చేస్తున్న బీజేపీకి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. బీజేపీ అవలంబిస్తున్న విధానాలు అప్రజస్వామ్యకమని, ప్రజాస్వామిక మనుగడకు మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని వారు పిలుపునిచ్చారు. జనవరి 12న జరిగే చలో పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, జిల్లా కార్యవర్గ సభ్యుడు నునవత్ శ్రీనివాస్ నాయకన, నగర నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, శ్రీకాంత్, అడపా సాయి కృష్ణ, బొల్లి సాయి, వినయ్ రెడ్డి, రాహుల్ నాని, నిరుధ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి యువజనోత్సవాలకు అక్షయ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎంపిక

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఈనెల 12వ తేదీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జరిగే జాతీయ స్థాయి యువజన ఉత్సవాలకు స్థానిక అక్షయ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని సిహెచ్.ఉషశ్రీ ఎంపికైంది. జనవరి 12 నుండి జనవరి 16 వరకు 4 రోజుల పాటు మహారాష్ట్రలోని నాసిక్‌లో నిర్వహించే ఈ యువజన ఉత్సవాలకు శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులకు శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వివిధ అంశాలలో పోటీలు నిర్వహించగా అక్షయ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని ఉషశ్రీ శాతవాహన యూనివర్సిటీ తరపున పాల్గొంటారని కళాశాల చైర్మన్ వి.రవీందర్ రెడ్డి తెలిపారు. కళాశాల చైర్మన్ వి.రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జి.శైలజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.అనిల్‌తో పాటు అధ్యాపకబృందం, తృతీయ సంవత్సరం విద్యార్థినులు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్‌బాబు కు శుభాకాంక్షలు తెలిపిన ఉప సర్పంచ్

**రామగిరి-ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ను రామగిరి మండలానికి చెందిన కల్వచర్ల ఉప సర్పంచ్ వేముల కనకయ్య నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు ను తన చాంబర్లో కలిసి శాలువా కప్పి,పూల బొకే అందించి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం పని చేయాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం పని చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ మండల జనరల్ బాడీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ముందుగా 2024 సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి పార్టీ కార్యకర్త పార్టీ, ప్రజా సంఘాల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ప్రతి గ్రామ శాఖ నుంచి మొదలుకుంటే మండల, జిల్లా స్థాయి వరకు వెళ్లి గ్రామీణ ప్రజా సమస్యలపైన ఎప్పటికప్పుడు ప్రజల్లో మమేకమై పని చేస్తేనే పార్టీకి మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పోటీలో ఉంటుందని అన్నారు. అందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పెరుక సతీష్, పట్టణ కార్యదర్శి చంద్రగిరి ఉదయ్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బాలసాని లెనిన్, ఎఐవైఎఫ్ అధ్యక్షులు మానస్ కుమార్, బండారు సదానందం, మాచర్ల అంజి, నరేష్, సదయ్య, వంశీతోపాటు తదితరులున్నారు.

# ప్రజల వద్దకే ప్రజా పాలన...

## మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రజల వద్దకే ప్రజా పాలన కాంగ్రెస్ అందిస్తుందని, కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం పెద్ద కల్వల, పెద్దబొంకూర్, రాంపల్లి గ్రామాలలో ప్రజా పాలన అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమాన్ని ప్రజలు తప్పకుండా వినియోగించుకోవాలని, ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనే ఆలోచనతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో 6 గ్యారెంటీలను బాధ్యతాయుతంగా అమలు చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఆరోగ్యశ్రీ 10లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు పథకాలను అమలు చేయడం జరిగిందని, మిగతా 4 పథకాలను ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ బ్బందులు ఉన్న అధికారులు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి మధుసూదన్ రావు, ఎంపిడిఓ రాజు, సర్పంచ్ కారెంగుల రమేష్, కంపర్తి శ్రీలేఖ ప్రభాకర్ రావు, ఉప సర్పంచ్ అర్కుటి సంతోష్, పెగడ రమేష్, కట్కూరి సుదాకర్ రెడ్డి, చెవుల తిరుపతి, కనపర్తి సంపత్ రావు, డాక్టర్ రమేష్, మిట్టపల్లి కనకయ్య, మిట్టపల్లి శ్రీకాంత్, కల్వల తిరుపతి, సతీష్, రవి, రాజు, వెంకటేష్, ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

# ఘనంగా అయోధ్య పూజిత అక్షింతల ఊరేగింపు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



అయోధ్య నుండి వచ్చిన పూజిత అక్షింతల ఊరేగింపు పట్టణంలోని గోల్ హనుమాన్ ఆలయం నుండి 19,26 వార్డులలో శుక్రవారం ఘనంగా జరిగింది. అలాగే 21వ వార్డులో కోదండ రామాలయం నుండి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఇట్టిఊరేగింపులో మహిళలు మంగళహారతులతో, కోలాటాలతో అనందోత్సాహాల మధ్య నృత్యాలు చేస్తూ, భజనలు చేస్తూ అక్షింతల వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, బొడ్ల రమేష్, జోగరాజ గంగారాం, సుతారి లింగారెడ్డి, జెట్టి రూపేష్, బొడ్ల ఆనంద్, బొడ్ల గౌతమ్, భూమరెడ్డి, మధు, రాము, సంజీవ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యపేరుతో ప్రభుత్వ బోధన విధానాలు మెరుగ్గా ఉన్నాయి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలో చద ువుతున్న 6వ, 9వ త రగతులకు, 10 వ తరగతి వి ద్యార్థులకు లక్ష్యపేరుతో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బోధన విధానాల ఫలితాలు మెరుగ్గా ఉన్నాయని ఉపాధ్యాయుల కృషి అభిన ందనీయమని మల్లాపూర్ మండల నోడల్ ఆధికారి కేతిరి దామో దర్‌రెడ్డి తెలిపారు. శుక్ర వారం మల్లాపూర్ మండ లంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సంద ర్శించి ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు నూతన విధానాలతో శిక్షణలిస్తూ, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు అభ్యస దీపికలు కూడా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తూ నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు. శిక్షణలో ఉపాధ్యాయులు ప్రభుత్వం ప్రశ్నాపత్రాలు సరఫరా చేస్తే చాల సమయం అదా అయి విద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఇలాంటి శిక్షణలు విద్యాబోధనలో ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ పురుషోత్తం, సిఆర్‌పి దేవయ్య, 47 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కృతజ్ఞత సభకు ఆహ్వానించిన ఉద్యమకారులు

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సభకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావును ఆహ్వానించారు. పెద్దపల్లిలో జనవరి 7 నందన గార్డెన్ లో ఉదయం 10 గంటలకు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలలో ఉద్యమకారులకు చోటు కల్పించినందుకు కృతజ్ఞతగా సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞత సభ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ఈ సభకు రావాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావును తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ కలిసి శాలువాతో సన్మానించి బొకే అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ పిడుగు కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడు నారాయణ రెడ్డి, నాయకులు దేవి లక్ష్మి నర్స య్య, బిందం రాజిరెడ్డి, అనుముల కళావతి, పర్స స్వాతి, ఠాకూర్, లలితాదేవి, ఓల్లాల మల్లేష్, కుసుమ వెంకటేష్, రౌతు సందీప్, మామిడాల శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు సకాలంలో చెల్లించాలి

## - రాష్ట్ర నాయకులు పూసాల రమేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు సకాలంలో చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు పూసాల రమేష్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు, గౌరవ వేతనం, బ్రేక్ ఫాస్ట్ సంబంధించిన బిల్లు, వేతనం గత నాలుగు నెలలుగా చెల్లించడం లేదని తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బిల్లులు చెల్లించనప్పటికీ మధ్యాహ్న భోజన కార్మికులకు అధికారుల నుంచి అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, మార్కెట్లో గుడ్డు రేటు ఏడు రూపాయలుంటే ప్రభుత్వం ఐదు రూపాయలు మాత్రమే చచెల్లిస్తుందని, కోడిగుడ్లను అందించలేమని గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వానికి, అధికారులకు తెలిపినప్పటికీ ప్రభుత్వం గానీ అధికారులు కానీ పట్టించుకోకుండా మధ్యాహ్న భోజన కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ నెల 10వ తారీఖు లోపు మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన మొత్తం బిల్లులు చెల్లించని యెడల ఈ నెల 15 నుంచి జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజనం నిలిపివేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తోడేటి లావణ్య, మేకల యశోద, పిడుగు రమాదేవి, ఎ.పద్మ, నూనెటి రాధమ్మ తదితరులున్నారు.

# ఉపాధిహామీ పనులను పరిశీలించిన కేంద్ర జలశక్తి అభియాన్ బృందం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన ఉపాధిహామీ పనులను శుక్రవారం కేంద్ర జలశక్తి అభియాన్ బృందం పరిశీలించారు. ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులలో భాగంగా మండల పరిధిలోని సముద్రలింగాపురం, నాగంపేట, నర్మాల, కొత్తపల్లి గ్రామాలలో జరిగిన పనులను పర్యవేక్షించారు. వర్షపు నీరు భూమిలోకి చేరేలా, భూగర్భ జలాల పెంపుకు చేపట్టిన పనులు, వ్యవసాయ క్షేత్రాలకు పంట పొలాల దారులు, మొక్కల పెంపకం మరియు ఇతర ఉపాధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో జలశక్తి కేంద్ర బృంద సభ్యులు గణేష్‌కుమార్ బరణ్వాల్, డైరెక్టర్ లక్ష్మినారాయణ, టెక్నికల్ అధికారి దామోదర్, డీఆర్‌డీఓ నక్క శ్రీనివాస్, మదన్‌మోహన్, ఎంపీడీఓ శ్రీనివాస్‌లతో పాటు ఉపాధీహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలి.. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:



రబీ సీజన్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా రైతుబంధు నిధులు విడుదల చేయకపోవడంతో అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారని, వెంటనే రైతుబంధు నిధులు విడుదల చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ జమ్మికుంట జోన్ కమిటి సమావేశం కామ్రేడ్ కొప్పుల శంకర్ అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది. సమావేశానికి హజరై వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై నిత్యం పార్టీ కార్యకర్తలు శ్రేణులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మీ సేవా కేంద్రాల్లో ప్రజల నుండి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాగాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అన్ని అమలు చేయాలని కోరారు. వెంటనే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఈ క్యాంపు రాజకీయాలకు తీరదించాలని డిమాండ్ చేశారు. పాలకులు ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు చేయాలని, అలా కాకుండా వ్యక్తిగత స్వార్థం కోసం పనిచేసే ప్రజా ప్రతినిధులను ప్రజలు తరమికొట్టాలని పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్, సభ్యులు బాషీర సంపత్ రావు, చెల్పూర్ రాములు, దండిగారి సతీష్ లు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీల దరఖాస్తులకు మంచి స్పందన

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం కింద 6 గ్యారంటీల అమలుకు శుక్రవారం దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగు ఏర్పాట్లు చేశారు. ప్రజాపాలనకు మంచి స్పందన లభిస్తుందని అదే విధంగా గ్రామంలో రేషన్ కార్డులు 2435 కుటుంబాలు ఉన్నాయని, అందులో 2200 పై చిలుకు దరఖాస్తులు వచ్చినయని జనవరి 6 శనివారంన మిగతా అందరూ దరఖాస్తులు పెట్టుకుని ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు పొందాలని ఎంపివో వాజీద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోడకుంట లక్ష్మిచిన్నస్వామి, ఆకుల మహేందర్, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, పంచాయతీ రాజు, ఏఈ సమ్మిరెడ్డి, ఏఈవో సంధ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్, గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గోమాతల హత్యలకు పాల్పడుతున్న వారిని మరింత కఠినంగా శిక్షించాలి

-- గర్భిణీ గోమాత బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

గర్భిణీ గోమాతను హతమార్చడం దారుణమని, గో చట్టాలను లెక్కచేయకుండా గోమాతల హత్యలకు పాల్పడుతున్న దుండగులపై మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, మొలంగూర్ లో గర్భిణీ గోమాత హత్య చేసిన వారికి చట్టపరంగా తగిన గుణపాఠం చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శంకరపట్నం మండలం లోని మొలంగూర్‌లో హత్యకాబడ్డ గర్భిణీ గోవు బాధిత కుటుంబాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి నేతలతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గర్భిణీ గోవును అమానుషంగా హత్య చేయడాన్ని బిజెపి జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, హిందువులు పవిత్రంగా భావించి, ఆరాధ్య దైవంగా కొలిచే గోమాతల పట్ల కొందరి వైఖరి మూర్ఖంగా ఉందన్నారు. గోమాతను పూజించే సంస్కృతిలో హిందువులు ఉంటే ఇతర వర్గానికి చెందిన కొందరు గోవులను అమానుషంగా హతమార్చడం అలవాటుగా మార్చుకున్నారని అన్నారు. గో హత్యలపై కేంద్ర ప్రభుత్వం చట్టం చేసిన చట్టాలను కూడా లెక్కచేయకుండా దుండగులను గోమాతలను హత్య చేస్తున్నందున వారి పట్ల మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో



బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధులు అలివెళ్ళి సమ్మిరెడ్డి, జెల్ల సుధాకర్, దండు కొమురయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎస్‌సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, కేశవపట్నం మండల ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్, బూత్ అధ్యక్షులు తుమ్మరాజు, గాజుల మల్లేష్, అశోక్, మాచర్ల కుమార్, బోడ తిరుపతి రెడ్డి, సంతోష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి రిటైర్డు కార్మికుల లాభాల వాటా, దీపావళి బోనస్, వేజ్‌బోర్డు ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సింగరేణి రిటైర్డు కార్మికుల లాభాల వాటా, దీపావళి బోనస్, వేజ్‌బోర్డు ఏరియర్స్ వెంటనే చెల్లించాలని సింగరేణి సిఅండ్ఎండిని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఒక లేఖ ద్వారా కోరారు. లాభాల వాటా, దీపావళి బోనస్, వేజ్‌బోర్డ్ ఏరియర్స్ చెల్లింపు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉద్యోగ విరమణ పొందిన తరువాత వచ్చిన సిఎంపిఎఫ్ డబ్బులతో కుటుంబ అవసరాల నిమిత్తం ఖర్చువడంతో ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని, సుమారు మూడు నెలలు అయినప్పటికీ ఇంత వరకు లాభాల వాటా, దీపావళి బోనస్, వేజ్‌బోర్డు ఏరియర్స్ చెల్లించకపోవడంపై రిటైర్డుకార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, సింగరేణి వ్యాప్తంగా రిటైర్డు కార్మికుల చెల్లింపునకు ఎప్పుడు అని ఎదురు చూస్తున్నారని, సింగరేణిలో మూడు నుంచి నాలుగు దశాబ్దాలు సంస్థలో పని చేసి సంస్థ ప్రగతికి పాటుపడినప్పటికీ వారికి సకాలంలో బకాయిలు చెల్లించాలి కానీ జాప్యం సరికాదని, వెంటనే ఎట్టి పరిస్థితుల్లో రిటైర్డు కార్మికులకు చెల్లించాల్సిన లాభాల వాటా, దీపావళి బోనస్, వేజ్‌బోర్డు ఏరియర్స్ చెల్లించాలని వారు లేఖ ద్వారా కోరారు.



## అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

వార్డు సభల్లో స్వీకరించిన అభయ హస్తం దరఖాస్తులను ఈ నెల 17వ తేదీలోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థలో శుక్రవారం నుంచి కంప్యూటరీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. డేటా ఎంట్రీ స్పెషల్ ఆఫీసర్ అవోక్ కుమార్, రామగుండం కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్ డేటా ఎంట్రీ జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. గత నెల 28వ తేదీన వార్డు సభలు ప్రారంభం కాగా, శుక్రవారంతో ముగిశాయి. వార్డు సభల్లో దరఖాస్తులు సమర్పించలేకపోయిన వారి నుంచి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో స్వీకరిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం జనవరి 6 ఆఖరు తేదీ కావడంతో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కూడా శనివారంతో ముగియనుంది. కాగా శుక్రవారం 4, 38, 49, 50 డివిజన్లలో



వార్డు సభలు నిర్వహించారు. ఈ డివిజన్‌ల నుంచి దాదాపు 3500 దరఖాస్తులు వచ్చాయి. వార్డు సభల ప్రారంభం నుంచి శుక్రవరం వరకు సుమారు 40వేలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు అంఛనా.

## చెడు వ్యసనాలకు బానిసలవద్దు

– ముత్తారం ఎస్‌ఐ ఎ.మధుసూదన్ రావు

*ముత్తారం, ప్రభాతవార్త.*

యువత చెడు వ్యసనాలకు బానిసలవద్దని, బావి భారత పౌరులుగా ఎదగాలని ముత్తారం ఎస్‌ఐ ఎ.మధుసూదన్ రావు అన్నారు. ముత్తారం పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఏరియా వద్ద యువకులకు గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే ఆరోగ్యపరమైన నష్టాలు, విక్రయ వల్ల నమోదయ్యే కేసులపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తుకు బానిసలైతే భవిష్యత్ చిత్తవుతుందని, మత్తుకు ఎంత దూరం ఉంటే అంత మంచిదని, యువత మంచి పౌరులుగా ఎదగాలని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాల బారీన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన యువకులకు వివరించారు.



## స్వీయ నియంత్రణ చర్యలు పాటించండి

– ఆరోగ్య అధికారి డాక్టర్ పద్మ

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



దేశంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా స్వీయ నియంత్రణ చర్యలు పాటించాలని ఆరోగ్య అధికారి డాక్టర్ పద్మ అన్నారు. శుక్రవారం ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి 1 ఉపరితల గనిలోని సైట్ ఆఫీస్, బేస్ వర్క్‌షాపలలో కోవిడ్‌పై జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. దేశంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నాయని, అందరూ కూడా స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలని, చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, మాస్కులను ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మెనేజర్ కోటయ్య, బేస్ వర్క్‌షాప్ విభాగాధిపతి జివి.సత్యనారాయణ, సంక్షేమాధికారి సాయికృష్ణలతోపాటు అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ని ఆవిష్కరించిన మల్యాల సిఐ కోటేశ్వర్

*మల్యాల, ప్రభాత వార్త:*



మల్యాల మండలం పురగిరి క్షత్రియ (పెరుక) సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం మల్యాల పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ బిల్లా కోటేశ్వర్ ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎస్‌ఐ కుమారస్వామి పెగడపల్లి ఎస్‌ఐ సతీష్, సంఘ అధ్యక్షులు కోటి మల్లేశం, ఉపాధ్యక్షులు పత్తిపాక రాజన్న, ప్రధాన కార్యదర్శి దొమ్మాటి తిరుపతి, మల్యాల ఉప సర్పంచ్ పోతురాజు శ్రీనివాస్, శ్రీధర్, అంజయ్య, రవి, మల్లేశం పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

*మల్యాల, ప్రభాత వార్త:*



కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం మల్యాల మండలంకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాలలో తన నివాసంలో ఉన్న జీవన్ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి బొకెలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల గ్రామానికి చెందిన ఇందుర్తి రాజేశం ఇటీవల మరణించగా వారి నేత్రాలను ఇద్దరి అంధులకు దానం చేసి చూపును ప్రసాదించారు. కాగా శుక్రవారం రాజేశం స్వగృహంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. వారి కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ వారి జ్ఞాపికను అందజేసి డాక్టర్ భీష్మాచారి నేత్ర శరీర దానంపై అవగాహన కల్పించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య లక్ష్మి, సహకరించిన ఇందుర్తి రాజయ్య, కుమారస్వామి, వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు నేత్రా, శరీర దానంపై అవగాహన కల్పించారు. సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, వాసు, పృథ్వీరాజ్, ఓదెల సభ్యులు కె. వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, డాక్టర్ వెంకటేశం, సంతోష్, మల్లేశం, సారంగం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయ లక్ష్మి, బంక కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, త్రివేది అభినందనలు, ధన్యవాదములు తెలిపారు.

## సింగరేణి సిఎండి ని మర్యాదపూర్వకంగా కలిసిన జడ్‌పిటిసి..

వీణవంక, (ప్రభాత వార్త):

సింగరేణి సిఎండి బలరాం నాయక్ ను హైదరాబాద్ కార్యాలయంలో శుక్రవారం వీణవంక జడ్‌పిటిసి మాడ వనమాల సాధవా రెడ్డితో మండల బిఆర్ఎస్ నేత అనిల్ కుమార్ లు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఎయిడ్స్ నియంత్రణ పై కళాజాత బృందంచే అవగాహన..

జమ్మికుంట, (ప్రభాత వార్త):

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిపిఎం డిస్ట్రిక్ ప్రోగ్రాం మేనేజర్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎయిడ్స్ నియంత్రణపై నటరాజ్ కల్చరల్ మీడియా కళాజాత బృందం వారిచే జమ్మికుంట మార్కెట్ బస్టాండ్ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. కళాకారులు తమ ఆటపాటలతో హెచ్ఐవి, ఎయిడ్స్ పైన ప్రజలను చైతన్య పరిచి ప్రజలలో అవగాహన కల్పించారు. ప్రజలు హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల అవగాహన కల్గి ఉండాలని, అప్రమత్తంగా ఉండాలని, ఎయిడ్స్ వ్యాధి అంటూ వ్యాధి కాదని, ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారిపట్ల వివక్షత చూపకూడదని, ఈ వ్యాధి ఏ విధంగా సోకుంతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఎంపిడబ్ల్యూఎస్ వనిత, మైత్రి పబ్లిక్ వెల్ఫేర్ సొసైటి స్టాఫ్ సదానందం, నాయుడమ్మ, ఎల్‌డబ్ల్యూఎస్ లింక్ వర్క్ సొసైటి సభ్యుడు రాజు, నటరాజ్, కల్చరల్ మీడియా కళాజాత బృందం కళాకారులు బి. సందీప్ రావు, గోనెల సమ్మన్న, నాగరాజు, మమత, మధు, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ

రుద్రంగి (ప్రభాతవార్త) :



రుద్రంగి మండల కేంద్రంలోని శుభం గార్డెన్‌లో శుక్రవారం జరిగిన ఇప్ప రాజిరెడ్డి.లక్ష్మిల కుమారుని వివాహ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట ఎంపీపీ గంగం స్వరూప మహేష్, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, ఎంపీటీసీ మంచె రాజేశం, మాజీ సర్పంచ్ మాడిశెట్టి ఆనందం, ప్యాక్స్ డైరెక్టర్ కేసిరెడ్డి నర్సరెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, చెప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్, శ్యామ్, కాదాసు లక్ష్మణ్, ఆలయ చైర్మన్ కొమిరె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నైపుణ్య శిక్షణ

చండూరు,5జనవరి,(ప్రభాతవార్త):



నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ఏసి) ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ కొనసాగుతోంది. ఆ సంస్థ సెంట్రల్ ఇన్చార్జ్ ఎస్డి అష్రాఫ్ డిసెంబర్ 30న ఉచిత నైపుణ్య శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కార్డు అర్హత కలిగిన వ్యక్తులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు.ఈ శిక్షణకు 18నుండి 45 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని అన్నారు. ఈ శిక్షణలో అభ్యర్థులకు ప్రభుత్వం జారీ చేయబడిన 15 రోజుల శిక్షణ సమయంలో భోజన సదుపాయం, హెల్మెట్, స్టేషనరీ ఐటెమ్స్ , హ్యాండ్ బ్యాగ్ ఉచితంగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ 15 రోజులు విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు రూ.4500తోపాటు సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల లేబర్ కార్డు భవన నిర్మాణ కార్మికులు 9059464647నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.ఆయన వెంట శివాజీ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చెనగాని శేఖర్, శిక్షణ అభ్యర్థులు,తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పరువు తీస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు.. బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్

జమ్మికుంట, (ప్రభాత వార్త):

ప్రజలకు సేవా చేస్తామని చెప్పి ప్రజలతో ఓట్లు వేసుకుని గెలిచిన జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాసేవను గాలికి వదిలి సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ప్రజాపాలన కార్యక్రమాలలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి ప్రజాసమస్యలు పరిష్కరించవలసిన కౌన్సిలర్లు అవేవి పట్టవు అన్నట్లు డబ్బుల సంపాదనే ధ్యేయంగా అవిశ్వాసం పేరిట రెండు గ్రూపులుగా ఏర్పడి జమ్మికుంట ప్రజలకు అందుబాటులో లేకుండా హైదరాబాద్ లో క్యాంపులు నిర్వహిస్తూ ఒక గ్రూపుపై మరో గ్రూపు అధిపత్యం కోసం రాష్ట్ర రాజధాని పరిసరాల్లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకుని జమ్మికుంట పరువును తీశారని బిజెపి నాయకులు దుయ్యబట్టారు. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలకు అందుబాటులో లేనటువంటి కౌన్సిలర్లను వెంటనే వారి పదవి నుండి తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాసమస్యలు పట్టించుకోని ఇలాంటి వారికి కౌన్సిలర్లుగా కొనసాగే నైతిక అర్హత లేదన్నారు. రాజకీయ వ్యభిచారం చేస్తూ భూదందాలు, ప్రజలను బెదిరించి డబ్బులు వసూలు చేయడం లాంటి అక్రమాలకు పాల్పడుతున్న మున్సిపల్ కౌన్సిలర్లకు రాబోయే రోజుల్లో జమ్మికుంట పట్టణ ప్రజలు బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల రాజేందర్, కోరే రవీందర్, పల్లపు రవి, దొంతుల రాజ్ కుమార్, మోతే స్వామి, ఇటుకల స్వరూప, కొలకని రాజు, కైలాసకోటి గణేష్, బల్సుకురి రాజేష్, మోడేం రాజు, కొండ్లె నాగేష్, గర్రెపల్లి నిరూపరాణి, బూరుగుపల్లి రామ్, శనిగరపు రవి, ఇల్లందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

రామడుగు (ప్రభాతవార్త):

వ్యాపార వాణిజ్య విద్య వైద్య సౌకర్యాలలో ముందు వరుసలో ఉన్న గోపాల్‌రావుపేట గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు ఆధ్వర్యంలో శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అలువాల విష్ణు మాట్లాడుతూ రామడుగు మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామం చుట్టుపక్కల ఆరు మండలాల పరిధిలోని సుమారు 40 గ్రామాలకు ప్రధాన కూడలిగా ఉందని గోపాల్‌రావుపేట గ్రామం వర్తక వ్యాపార వాణిజ్య విద్య కేంద్రంగా సేవలందిస్తోందని అన్నారు. గ్రామంలో సుశీలమైనటువంటి అన్ని వసతులు హంగులతో కూడిన వ్యవసాయ మార్కెట్ యార్డు 24 గంటల ప్రసూతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సాంకేతిక పరంగా ప్రభుత్వ రంగ సంస్థల బిఎస్ఎన్ఎల్‌తో పాటు పలు ప్రైవేటు సంస్థలకు చెందిన టెలికం టవర్లు కూడా ఏర్పాటు అయ్యాయని తెలిపారు. గత 40 ఏళ్లుగాగోపాల్‌రావుపేట గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఎన్నో తీర్మానాలు దర్నాలు చేసినప్పటికి గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనైనా మండల కేంద్రంగా ఏర్పాటు అయ్యే విధంగా చొరవ చూపాలని ఎమ్మెల్యేకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కొలిపాక కమలాకర్, అరె వినోద్, కొలిపాక నాగరాజు, కొల్లూరి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## హాలియా వాసికి ఉస్మానియా డాక్టరేట్

హాలియా, (ప్రభాతవార్త), జనవరి 5:

హాలియా మున్సిపాలిటీ ఎస్సీకాలనీకి చెందిన బద్దెపాక ప్రసాద్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఈసందర్భంగా బద్దెపాక ప్రసాద్ మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం లో పూర్వ ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. ఎస్.రామచంద్రం పర్యవేక్షణలో నెట్ జెర్ ఫ్లో ప్రైవసీ ప్రెసెర్వింగ్ అండ్ హ్యాండ్లింగ్ వుల్నేరబిలిటీస్ ఆఫ్ స్మార్ట్ కాంట్రాక్ట్స్ ఓవర్ బ్లాక్చైన్ అనే అంశం మీద పరిశోధన గ్రంథాన్ని సమర్పించగా తనకు డాక్టరేట్ వచ్చిందని తెలిపారు. అదే విధంగా వివిధ జాతీయ, అంతర్ జాతీయ స్థాయిలో జర్నల్స్‌రాసినట్లు తెలిపారు. ఈసంద ర్భంగా తనకు చిన్నప్పటి నుంచి ఎంతగానో ప్రోత్సహించిన గురువులు కె.రవికుమార్‌రెడ్డి, వై.రాంబాబు, ఎం.దేవేందర్, సీహెచ్ సైదిరెడ్డి, అర్.అశోక్‌కుమార్, కె.లక్ష్మణ్,, ఈ.లింగయ్య, తాళ్లపల్లి మధు, స్నేహితులు కె.కొండల్, పి.రాంబాబు, ఎన్.సైదులు, బి.మొగలయ్య, పి.లాజర్, పి .నగేష్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. డా.బి.ఆర్. అంబేద్కర్ మార్గంలో సమాజ వృద్ధికి తనవంతుకృషి చేస్తానని పేర్కొన్నారు.

## కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

చౌటుప్పల్, జనవరి 5 (ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలన గ్రామ సభల్లో భాగంగా శుక్రవారం ఎల్లగిరి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలపై లబ్దిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. సర్పంచ రిక్కల ఇందిరా సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రంలో మండల ప్రత్యేక అధికారిణి శ్రీలక్ష్మి, ఎంపిడిఓ సందీప్‌కుమార్, ఆర్ఐ సుధాకర్‌రావు, ఉప సర్పంచ సాయిరెడ్డి బుచి చ్రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కమలాకర్, టి.రేఖ, అనుష, భవాని, నీరజ, సంతోష, శ్రీలత, చందన, క్రిష్ణవేణి నవ్య తదితరులున్నారు.

## ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

మల్యాల, (ప్రభాత వార్త):



మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు శుక్రవారం మధ్యాహ్న భోజన పథకాన్ని కళాశాలకు చెందిన అధ్యాపకులు ప్రిన్సిపాల్ స్వచ్ఛందంగా తమ సొంత ఖర్చులతో ప్రారంభించారు. తమ కళాశాలలో చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు గాను కళాశాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ తో పాటు అధ్యాపక బృందం స్వచ్ఛందంగా మధ్యాహ్న భోజనం సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శివరామకృష్ణ మాట్లాడుతూ.... విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకి వారు ఏకాగ్రతతో విద్యనభ్యసించేందుకు ఆసక్తి గల దాతలు మధ్యాహ్న భోజన పథకం తమ సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు దమ్మయ్యగారి శ్రీకాంత్, కాశవేణి శ్రీనివాస్, అత్తినేని శ్రీనివాస్, నవాబు సంధ్య, రచన, పూర్ణిమ, శ్రీధర్, నరేష్, శ్రీనివాస్, నాన్ టీచింగ్ సిబ్బంది, కొమురయ్య, నాయక్ అలీ పాల్గొన్నారు.

## నేటితో దరఖాస్తుల స్వీకరణ ముగుస్తుంది.. తహశీల్దార్ మాధవి

కమలాపూర్, (ప్రభాత వార్త):

ప్రజాపాలన దరఖాస్తుల చివరి తేది నేటితో ముగుస్తుందని అని మండల తహశీల్దార్ మాధవి తెలిపారు. ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ శనివారంతో ముగియనుందని, దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కమలాపూర్ మండల తహశీల్దార్ మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. శనివారం సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తారని, దరఖాస్తు చేయని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఈనెల 7న జరిగే సిపిఎం పార్టీ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయండి

– సిపిఎం పార్టీ తంగళ్ళపల్లి మండ కార్యదర్శి కోడం రమణ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

ఈ నెల 7న ఆదివారం సిరిసిల్లలోని నెహ్రూ నగర్ భవానీ పంక్షన్ హాల్లో సిపిఎం పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా సమావేశం నిర్వహించనున్నట్లు సిపిఎం పార్టీ తంగళ్ళపల్లి మండ కార్యదర్శి కోడం రమణ తెలిపారు. తంగళ్ళపల్లి మండలం టెక్స్‌టైల్ పార్కులో సిపిఎం పార్టీ తంగళ్ళపల్లి మండల శాఖ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమా వేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్ వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యులు టి.స్కైలాబ్ బాబు హాజరవుతున్నారని, ఈసమా వేశంలో జిల్లాలోని కార్మిక వర్గం, రైతాంగం, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్ పోరాట కార్యచరణను రూపొందించడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో సిపిఎం పార్టీ



నాయకులు, కార్యకర్తలు, పార్టీ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్లీనరీ సమావేశానికి ప్రతి ఒక్కరూ తమ వంతు హార్దిక, ఆర్థిక సహాయ, సహకారాలు అందించాలని కోరారు. సమావేశంలో కూచన శంకర్, అక్కల శ్రీనివాస్, ఆడెపు శుభశేఖర్, దూస రాజమల్లు, ఆడెపు రవి, వేములరాజశేఖర్ తదితరులున్నారు.

## కుక్కల బెడదను నివారించండి

– మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించిన 11వ వార్డు ప్రజలు

– ప్రత్యేక బృందాలను తెప్పించి త్వరలోనే ప్రజల ఇబ్బందులు తీరుస్తాం: కమిషనర్

వేములవాడ, ప్రభాతవార్త.

పదుల సంఖ్యలో కుక్కలు వీధిలో తిరగడం వల్ల తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రాత్రి సమయంలో బయటకు వెళ్లలేని పరిస్థితి ఉందని, కుక్కల బెడదలను నివారించి, తమ ఇబ్బందులను తీర్చాలని కోరుతూ వేములవాడ పట్టణంలోని 11వ వార్డు కాలనీవాసులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. పదుల సంఖ్యలో కుక్కలు భవానీ నగర్, దానిమ్మతోట, మహాలింగేశ్వర గార్డెన్ సమీపంలోని వీధుల్లో తిరుగుతూ స్థానికులను బయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని వెంబడిస్తూ ప్రమాదాలకు



గురి చేస్తున్నాయని, అధికారులు వెంటనే స్పందించి కుక్కలబారి నుంచి తమను కాపాడాలని వినతి పత్రంలో కోరారు. వెంటనే స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ త్వరలోనే వేములవాడ పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న కుక్కలను నివారించేందుకు ప్రత్యేక బృందాలను తెప్పించి, నివారణ చర్యలను తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేతలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లె గ్రామంలోని 20 మంది యువకులు జడ్పిటిసి పుర్మాని మంజుల లింగారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులకు కేకే మహేందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో బడుగు, బలహీన, పేద వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్, గడ్డం నర్సయ్య, చొప్పదండి ప్రకాష్, గోనే ఎల్లప్ప, పుర్మాని లింగారెడ్డి, శ్రీకాంత్ గౌడ్, పొన్నాల పరుశ రాం, గట్టు ఎల్లా రెడ్డి, లింగారెడ్డి, శేఖర్, అన్నల్దాస్ భాను తదితరులున్నారు.

## గాయపరిచిన వ్యక్తికి జైలు శిక్ష, జరిమానా

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రూరల్ మండలం అనుపురం గ్రామానికి చెందిన ఎర్రం ప్రవీణ్ అనే వ్యక్తిని 2017వ సంవత్సరంలో గాయపరిచిన కేసులో అదే గ్రామానికి చెందిన గంగు లక్ష్మీరాజం అనే వ్యక్తికి శిక్ష ఖరారు అయింది. 2017వ సంవత్సరంలో ఎర్రం ప్రవీణ్ అనే వ్యక్తి గతంలో లక్ష్మీరాజం మీద కేసు పెట్టాడనే కోపంతో లక్ష్మీరాజం అనే వ్యక్తి ఇనుప సాలకతో ప్రవీణ్‌ను గాయపరచగా, అతనికి తీవ్ర గాయం అయ్యింది. అప్పటి రూరల్ ఎస్ఐ జి.రాజశేఖర్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి, ఛార్జి షీటు దాఖలు చేయగా, విచారణ జరిగి శుక్రవారం రూరల్ ఎస్ఐ మారుతి, సిఎంఎస్ శ్రీకాంత్ ఎస్ఐ, కోర్టు కానిస్టేబుల్ రమేష్‌లు సాక్షులను ప్రవేశ పెట్టగా, గంగు లక్ష్మీరాజ్యంపై నేర నిరూపణ జరిగింది. ఈ కేసులో సాక్షులను వేములవాడ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విక్రాంత్ కోర్టులో నిందితుడు అయిన లక్ష్మీరాజంను ప్రవేశ పెట్టి విచారించారు. సాక్షాధారాలు పరిశీలించిన జెఎంఎఫ్‌సి కోర్టు మేజిస్ట్రేట్ ఎ.ప్రవీణ్ నిందితుడు లక్ష్మీరాజంకు 9 నెలల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించారు.

## లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వద్ద హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎంపిపి పడగల మానస

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం వద్ద ఎంపీ బండి సంజయ్ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఎంపిపి పడగల మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఎంపీ నిధులు లక్ష రూపాయలతో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందని అన్నారు. తంగళ్ళపల్లి మండలానికి మరిన్ని ఎంపి నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి, వైద్య శివ ప్రసాద్, గజ బింకార్ సంతోష్, ఇటుకల రాజు, మహేందర్, కందుకూరు రామాద్, జగత్, విజయేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మహేష్, ప్రసాద్, పూసపల్లి సరస్వతి, సద్ద శోభ, వార్డు సభ్యులు, గ్రామస్తులున్నారు.

## యువతి ఆత్మహత్య

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామానికి చెందిన పడిగే కావ్య (19) అనే యువతి కుటుంబ సమస్యలతో మనస్తాపానికి గురై గురువారం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి తండ్రి మల్లయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలంలోని రామన్నపల్లె, రామచంద్రాపూర్, సారంపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో జడ్పిటిసి పుర్మాని మంజులతోపాటు మండల కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మంజుల, సర్పంచ్ లు రంగయ్య, స్రవంతి, రమేష్, ఎంపిటిసి గుగ్గిల్ల లావణ్య, ఎంపిడిఓ లచ్చాలు, తహశీల్దార్ నాగ లక్ష్మి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్, మండల కాంగ్రెస్ నేతలు మునిగల రాజు, మందాటి తిరుపతి యాదవ్, సత్తు శ్రీనివాస్ రెడ్డి, గుగ్గిళ్ల శ్రీకాంత్, పొన్నాల పరుశ రాములు, ఆరెపల్లి బాలు, భరత్, మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులున్నారు.

## తంగళ్ళపల్లిలో ఘనంగా లక్ష్మీనర్సింహ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శ్రీ స్వయంబు లక్ష్మీ నర్సింహ స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శుక్రవారం రోజు వాస్తు పరియజ్ఞీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం శాంతి పాఠం, ద్వారా తోరణ పూజ, చతు స్థానార్చన, ధ్వజ కుంభారాధన, మూల మంత్ర హవనము, షోడశ కలశ స్నానపనం, నిత్య పూర్ణాహుతి, వాస్తు పరియజ్ఞీకరణ కార్యక్రమాలు జరిగాయి. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమ నిర్వహించారు. శనివారం జరిగే శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి కల్యాణ మహోత్సవానికి తంగళ్ళపల్లి మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని, ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈవిగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌ను కలిసిన ఏనుగు మనోహర్ రెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయ కుడు ఏనుగు మనోహర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని కలిశారు. కెసిఆర్‌ను కలవడానికి వచ్చిన జగన్‌ను కలిసి పుష్ప గుచ్ఛంచం అందించారు. కెటిఆర్‌తో మనోహర్ రెడ్డికి అత్యంత సన్నిహితం ఉండటంతో వైఎస్.జగన్‌ను పరిచయం చేశారు.



# టేలాండ్ ప్రాంత రైతులకు సాగునీకరు అందించడమే నా లక్ష్యం

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టు టేలాండ్ ప్రాంత రైతులకు సాగునీరు అందించడమే నా లక్ష్యం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి మండలం గుర్రంపల్లె నుండి కాల్వశ్రీరాంపూర్ మండలం ఇదిలాపూర్ వరకు జరుగుతున్న డి 83 22 ఆర్ ఉపకాలువ పనులను జాఫర్గాన్పేట్ శివారులో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదిసంవత్సరాలుగా ఎస్ఆర్ఎస్పి కాలువ పూడికతో నిండి ఉండడం వలన జాఫర్ఖాన్పేట,ఇదులాపూర్ గ్రామాల రైతులకు సాగునీరు అందక ఇబ్బంది పడ్డారు అన్నారు. ఈ విషయం సంబంధిత రైతులు నా దృష్టికి తీసుకురాగా ఎక్స్ వేటర్లో సహాయంతో కాలువతో పేరుకపోయిన షిల్ట్ తొలగిస్తున్నామన్నారు. కాలువలో ఉన్న పూడిక తీసి ఎస్సార్ ఎస్పీ కాలువ మరమ్మతులు చేపట్టి క్రింది ప్రాంత రైతులకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరు అందిస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్,ఇరిగేషన్ డిఈ రవి,మాజీ సర్పంచ్లుగా జనవేన సదయ్య,మాదాసు సతీష్,బైరి రవిగౌడ్,ఎండి మునీర్,మాజీ కో ఆప్షన్ మెంబర్లు కలిముద్దీన్,సజ్జు,శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.



# అయోధ్య రామయ్య అక్షింతలను పంపిణీ చేసిన భక్తులు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ ఉషన్నపల్లి, ఇదిలాపూర్ గ్రామాలలో రామయ్య అయోధ్య అక్షింతలను హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు కొనుకటి మల్లారెడ్డి,దొంతరవేన రజిత తిరుపతి, తిరుమల తిరుపతి సేవా సమితి సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామానికి చెందిన సంఘని రాజయ్య 52 గత కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఎన్ని ఆసుపత్రిలు తిరిగిన నొప్పి తగ్గకపోవడంతో గురువారం తన ఇంటిలో పురుగుల మందుతాగుడు. అది గమనించిన కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం పురుగుల మందు తాగిన రాజయ్యను కరీంనగర్ వైద్యశాలకు తరలించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృత్యువాత పడ్డారు.మృతునికి భార్యతో పాటు ఒక కుమారై, ఇద్దరు కుమారులు ఉన్నారు.ఈ విషయంపై కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

# ప్రజా పాలనతోనే ప్రజా సంక్షేమం

## రాష్ట కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండూరి గాంధీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనతో అర్హులకు లబ్ది చేకూరి ప్రజా సంక్షేమం జరుగనున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండూరి గాంధీ అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండలం ముచ్చర్లలో నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల వద్దకే ప్రజాపాలన అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన నిర్వహిస్తుందన్నారు. తద్వారా అర్హులైన ప్రతీ ఒక్కరు దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం మేరకు ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకాల లబ్ది చేకూరుతుందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజాపాలనలో సమర్పిస్తున్న దరఖాస్తుల తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్. సర్పంచ్ తేజవత్ రజిత, ఎంపీటీసీ వంగ స్వప్నలతో పాటు పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ చేసిన భక్తులు

ఎలిగేడు,ప్రభాతవార్త :



మండల కేంద్రంలో ధూళికట్ట గ్రామంలో శ్రీ అయోధ్య రామయ్య అక్షింతలను హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికి రాముల వారి అక్షంతలను అందజేశారు. ఈ నెల 22న అయోధ్యలో ప్రతిష్టించనున్న అయోధ్య రామునికి మన అందరి దీవెనలు అందాలని శ్రీ రమాచంద్ర ట్రస్ట్ ప్రతి గ్రామానికి అక్షింతలను పంపించిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి గడపగడపకు సంక్షేమ పథకం

## - ధర్మపురి ఎమ్మెల్యే విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలను అందిస్తామని,అర్హులైన ప్రతి పేదలకు ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేయాలని ఆయన అధికారులను సూచించారు. అర్హులైన ప్రతి పేదవారికి ఈ పథకాలు వర్తించేలా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ ఆఫీసర్ రంగారెడ్డి,ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి,తహసీల్దార్ బషీరుద్దీన్,ఎంపీడీవో వేణుగోపాలరావు,ఎంపీవో కిరణ్,సర్పంచ్లు ఈర్ల మల్లేధశం,దారబోయిన నర్సింగ్ యాదవ్;ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు,ఉపసర్పంచ్ నాగిరెడ్డి రాజవ్వ,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఈర్ల స్వామి,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి కృష్ణరెడ్డి,ఉపాధ్యక్షులు కొమ్మ రాజేశం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేశం,ప్రసాద్,అశోక్,మల్లేశం,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ అందించే ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సహకార బ్యాంక్ ద్వారా అందించే స్వయం ఉపాధి అవకాశాలను ప్రతీ యువత సద్వినియోగం చేసుకోవాలని నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్రావు కోరారు. గంభీరావుపేట మండలంలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా మంజూరయిన ఇరువురు లబ్దిదారులకు సహకార బ్యాంక్ అందించిన రుణం ద్వారా కొనుగోలు చేసిన రెండు కార్లను శుక్రవారం లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్కొక్కరికి బ్యాంక్ ద్వారా మంజూరు చేసిన 3లక్షల 20వేల రుణం మంజూరు చేసినట్లు తెలిపారు. సహకార బ్యాంక్ ద్వారా ఉపాధి లేని వారికి ఉపాధి అవకాశాలు, చిన్నతరహ పరిశ్రమలకు రుణాలు, చదువుకునే వారికి విద్యా రుణాలతో పాటు ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. బ్యాంక్ ద్వారా అందించే రుణాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంక్ రుణం ద్వారా కొనుగోలు చేసిన మండల కేంద్రానికి చెందిన కొంకటి దేవేందర్, లింగన్నపేట గ్రామానికి చెందిన అంబటి శివలకు కారు కీలను అందచేశారు. ఇట్టి కార్యక్రమంలో సహకార బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్రెడ్డి. కార్యదర్శి సందుపట్ల రాజిరెడ్డిలు పాల్గొన్నారు.

# లక్కమారి సంఘం గ్రామ అధ్యక్షుడిగా ముస్కు మల్లారెడ్డి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామ పరిధి ఉషనపల్లి గ్రామ లక్కమారి సంఘం అధ్యక్షుడిగా శుక్రవారం ముస్కు మల్లారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కొనకటి మల్లారెడ్డి తెలి పారు. వైస్ ప్రెసిడెంట్గా మంద రాజ య్య, ప్రధాన కార్యదర్శిగా ముస్కు తిరుపతి,సహాయ కార్య దర్శిగా ముస్కు కొం డ య్య,కోశాధికారి ముస్కు తిరుపతిలను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

# ఎమ్మెల్సీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ జీవన్రెడ్డి జన్మదినం పురస్కరించుకుని గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన ప్రముఖ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండూరి గాంధీ శుక్రవారం ఎమ్మెల్సీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్లోని జీవన్రెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, దొమ్మాట నర్సయ్య, సద్ది లక్ష్మారెడ్డి, రాగుల అంజిరెడ్డిలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ద్వార ప్రజల దరి చేరుతున్న గ్యారెంటీ పథకాలు

### ఇచ్చిన మాట నిలుపుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ద్వార ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల దరికి చేరుస్తుందని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఫంక్షన్ హాల్ నిర్వహించిన 7వవార్డుకు సంబంధించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు ఆరుగ్యారెంటీ పథకాల అమలు తీరును వివరించి వారి నుండి దరఖాస్తులు అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో టిపిసిసి మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉన్న ఆనాటి మంథని ఎమ్మెల్యే ప్రస్తుత రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆలోచనలో నుండి పుట్టినవే ఆరుగ్యారెంటీ పథకాలని వాటిని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పరిపాలన సాగిస్తుందన్నారు. ప్రమాణస్వీకారం చేసిన వెంటనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు గడవక ముందే ప్రతిపక్ష బిఆర్ఎస్ నాయకులు అడ్డగోలుగా విమర్శిస్తున్నారని అధికారం కోల్పోయిన తరువాత బిఆర్ఎస్ నాయకులకు మతిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులు చేసిన అవినీతిని మంథని నుండే బయటకు తీయటం మొదలు



పెడుతుందన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హులైన వారందరికి పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆయనఅన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగదన్నిరు. ఇదిలా ఉండగా ప్రజాపాలనలో భాగంగా విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు సాయంత్రం ఆయన స్నాక్స్, కూల్‌డ్రింక్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జునస్వామి, మెప్మా జిల్లా పీడీ రజని, కాంగ్రెస్ నాయకులు మంథని సురేష్, అంకూస్, ఐటిపాముల సదానందం, బుక్క చిరంజీవి తో పాటు వివిధ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## వైభవంగా అయోధ్య అక్షింతల శోభయాత్ర

మంథని - ప్రభాతవార్త



అయోధ్య శ్రీరాముని అక్షింతల శోభయా త్రను శుక్రవారం మంథని పట్టణంలో బోయినిపేట, కూచ్‌రాజ్‌పల్లి గ్రామాలకు చెందిన వారు వైభవంగా నిర్వహించారు. స్థానిక శ్రీలక్ష్మినారాయణస్వామి దేవాలయం నుండి అయోధ్య శ్రీరాముని అక్షింతలను మేళతాళాలతో శ్రీరాముని నామస్మరణ చేసుకుంటూ భక్తి పారవశంతో తీసుకెళ్లారు. అయోధ్య రామతీర్థ ట్రస్టు ఆధ్వర్యంలో గత కొద్దిరోజులుగా స్వామివారి అక్షింతలను భక్తులకు పంపిణీ చేస్తున్నారు. అదేవిధంగా మంథని ప్రెస్‌క్లబ్ సభ్యులకు ట్రస్టువారు స్వామివారి అక్షింతలను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, పోతరవేణి లక్ష్మిరాజం, పోలు కనుకరాజు, పర్వవేన మోహన్‌యాదవ్, ప్రయాకర్‌రావు శ్యామ్,మిర్యాల శ్రావణ్, నిర్వాహకులు కొత్త శ్రీనివాస్ గుప్త, గర్రెపల్లి వెంకన్న, సుదర్శన్, సురేందర్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాతవార్త



: మానాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రుద్రంగి మండలం మానాల గ్రామంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృతజ్ఞత ర్యాలీ నిర్వహించగా నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధి వేరే అయినప్పటికి మానాల గ్రామంతో తనకు విడదీయని అనుబంధం ఉందన్నారు. తన గెలుపు కోసం మానాలప్రజలు వారి బంధువులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి తన గెలుపుకు కృషి చేశారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని, అర్హులందరూ ప్రతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం వచ్చిన ఆరు రోజుల్లోనే ఆర్టీసీ ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండా 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డీసీసీ తీపిరెడ్డి మోహన్‌రెడ్డి, సర్పంచ్ అల్లూరి మానస, నాయకులు తూం జలపతి, జూల దిలీప్, జక్కు మోహన్, జక్కు వంశీ, తర్రె మనోహర్, చెలుకల తిరుపతి, సామ మోహన్, అభిలాష్, గంగ నర్సయ్య, ఇప్ప మహేష్‌లతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో విద్యుత్ షాక్‌తో దుద్యాల నవీన్ రెడ్డి (28) అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యారు. గ్రామంలో రాజయ్య తన కూరగాయల తోటలో అడవి పందుల బెడద కోసం విద్యుత్ వైర్లను అమర్చగా టమాటలు తెంపేందుకు వెళ్లి నవీన్ రెడ్డికి ఆ విద్యుత్ వైర్లు తాడకంతో తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడిన నవీన్ రెడ్డిని ఆసుపత్రికి తరలించి, చికిత్స చేస్తున్నారు.

# స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను రద్దు చేయాలి

### - కలెక్టర్‌ను కోరిన ఉపాధ్యాయులు

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రతి నెల ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను నిర్వహిస్తున్న దృష్ట్యా ఆ సమావేశాలను రద్దు చేయలని చందుర్తి, రుద్రంగి మండలాల ఉపాధ్యాయులు శుక్రవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ విద్యా సంవత్సరం 2023-24లో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రంలోస్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు, తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు (పిటిఎం) ప్రతి నెల నిర్వహించడం వలన విద్యార్థులకు బోధించే పని దినాలు తగ్గుతున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారని, పై నిర్ణయాన్ని పునఃసమీక్షించి ఈ సమావేశాలను మూడు నెలలకొకసారి నిర్వహించగలరని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కు తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎడ్ల కిషన్, వికృతి లక్ష్మినారాయణ, శ్రీనివాస్ రెడ్డి, అమృతలాల్, సంజీవ్, ముఖేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాతవార్త :



అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రుద్రంగి మండలం వీరునితండా గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమ ప్రారంభోత్సవానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ఆరు గ్యారంటీలకు గ్రామస్తుల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని, అర్హులందరూ ప్రతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం వచ్చిన ఆరు రోజుల్లోనే ఆర్టీసీ ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండా 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. ఆరు గ్యారెంటీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డీసీసీ తీపిరెడ్డి మోహన్‌రెడ్డి, సర్పంచ్ గుగులోత్ మేన, ఎంపీడీఓ శంకర్, అధికారులు, నాయకులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# బండపల్లి రెడ్డి సంఘం అధ్యక్షులుగా లక్ష్మారెడ్డి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి రెడ్డి సంఘం అధ్యక్షులుగా గడ్డం లక్ష్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షులుగా లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా ముస్కు మల్లారెడ్డి, కోశాధికారిగా గడ్డం దామోదర్ రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘం బలోపేతంకు తమవంతు కృషి చేస్తామని అన్నారు.

# జనవరి 17లోగా ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ఎంట్రీ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రభాతవార్త:** డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో జనవరి 17లోగా నమోదు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపిడీఓలు, ఎంపీఓలు, మున్సిపల్ కమీషనర్లు, ప్రత్యేకాధికారులు, ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదుపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా తీసుకున్న అభయ హస్తం ఆరు గ్యారంటీ దరఖాస్తులను ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టులుగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి జిల్లాలోని అన్ని మండలాల వారిగా బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. ఉదయం నుండి రాత్రి వరకు ప్రతి ఆపరేటర్ 750 దరఖాస్తుల చొప్పున డేటా ఎంట్రీ చేయాలని, ఈ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ఈనెల 17లోగా పూర్తి కావాలని, దరఖాస్తుల ఎంట్రీలో తప్పులు దొర్లకుండా చూడాలని, ప్రజాపాలన కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి ఫారం ఆన్‌లైన్ ఎంట్రీ కావాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం బాగా జరిగిందని, చివరి వరకు అదేవిధంగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, కరీంనగర్ హుజూరాబాద్ ఆర్డీఓలు మహేశ్వర్, రాజు, ప్రత్యేకాధికారులు, ఎంపిడీఓలు, ఎంపీఓలు, మున్సిపల్ కమీషనర్లు, టీం లీడర్లు పాల్గొన్నారు.



## ఆధార్ అప్ డేట్ సమయంలో
# నిర్ణీత రుసుం మాత్రమే చెల్లించాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆధార్ అప్ డేట్ సమయంలో నిర్ణీత రుసుం మాత్రమే చెల్లించాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డులో మన వివరాలను అప్ డేట్ చేసుకునే సమయంలో రిసిప్ట్‌లో వచ్చే రుసుము డబ్బులు మాత్రమే చెల్లించాలని, అధిక డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డు కేంద్రాలు, మీ సేవ కేంద్రాలలో అధిక డబ్బు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## అదనపు కలెక్టర్లను కలిసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్ లను ఛాంబర్స్‌లో వేరువేరుగా కలిసి జగిత్యాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులపై చర్చించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్.



# ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ ఏర్పాట్లు పూర్తి చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్





**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభయహస్తం ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రికి ఏర్పాట్లు పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమం ద్వారా మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, వివిధ కుటుంబ వివరాల డేటా ఎంట్రీపై డిటిఎం, డిపిఎం, మున్సిపాలిటీ జూనియర్ అసిస్టెంట్‌లు, కంప్యూటర్ ఆపరేటర్‌లకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 28, 2023 నుండి జనవరి 06, 2024 వరకు తీసుకోబడిన దరఖాస్తులను, వాటి వివరాలను వెబ్ సైట్‌లో నమోదు చేయుటకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇందు కొరకు సిబ్బందిని రెండు బృందాలుగా చేసి రోజుకు రెండు షిఫ్టుల వారీగా నమోదు ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా డాటా ఎంట్రీ పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ పవన్ కుమార్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, సిపిఓ కొమురయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ధృఢత్వంతో మంచి ఫలితాలు సాధ్యం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మనిషి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి మానసిక ధృఢత్వం చాలా కీలకమని, మానసిక ధృఢత్వంతో ఉన్న అవరోధాలను అధిగమించి చేసే పనులలో మంచి ఫలితాలు సాధించవచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ అన్నారు. లూయిస్ బ్రెయిలీ 215వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం సఖీ వన్‌స్టాఫ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వేడుకలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ పాల్గొన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి లూయిస్ బ్రెయిలీ చిత్ర పటానికి అదనపు కలెక్టర్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ మనం మానసికంగా ధైర్యంగా ఉంటూ జీవితంలో లక్ష్యం ఏర్పాటు చేసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని, ఇతరులకు సైతం దివ్యాంగులు మార్గ నిర్దేశం చేసే స్థాయికి ఎదగాలని అన్నారు. జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా అంధుల సంఘం అధ్యక్షులు జి.సత్యనారాయణ కూడా మాట్లాడారు. అనంతరం జిల్లాలోని దివ్యాంగులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్కరించి, మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంధుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సిడిపిఓ కవిత, సంబంధిత అధికారులు, దివ్యాంగులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# ఆన్‌లైన్‌లో ప్రజాపాలన దరఖాస్తులను నమోదు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గౌతమి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజాపాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తులన్నింటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతిమి అన్నారు. ప్రజాపాలన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం సమీకృత కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమం గ్యారంటీ పథకాల కోసం తీసుకున్న ప్రతి ఒక్కరికి దరఖాస్తు ఆన్ లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.దరఖాస్తులను పూర్తిగా జాగ్రత్తగా ఎలాంటి తప్పులు లేకుండా డేటా నమోదు చేయాల్సిన బాధ్యత డేటా ఎంట్రీ ఆపరేటర్లపై ఉందని అన్నారు. ప్రభుత్వం తరుపున అవసరమైన కంప్యూటర్లు ఇతర సౌకార్యలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.డేటా నమోదు చేసే విషయంలో ఆపరేటర్లకు సహాయకులను నియమిస్తామని, ముఖ్యంగా సంబంధిత గ్రామపంచాయితీ కార్యదర్శి లేద కౌంటర్ల ఇంచార్జిలు ఎవరో ఒక్కరు నమోదుకు సహకరిస్తుందని తెలిపారు. దరఖాస్తులను పూర్తి పారదర్శకంగా ఎంట్రీ చేయడంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ల పైన ఎక్కువ బాధ్యత ఉంటుందని అన్నారు.జిల్లా బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఒక్కో బృందనికి లాగిన్ ఐడి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి డేటా ఎంట్రీ ఆపరేటర్ కనీసం 5 దరఖాస్తులను ఎంటర్ చేయాలని తెలిపారు. ఏమైనా సమస్యలుంటే పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు .డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లు చేయవద్దని అలాగే దరఖాస్తు ఫారాలు ఎట్టి పరిస్థితిలో బయటికి వెళ్లకూడదని సంబంధిత డేటా కార్యాలయంలో డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనందర్ కుమార్, మధుసూదన్, డిపివో రవీందర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# వార్త
## విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్, కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్, హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం

సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364